

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కర్నూలు నంద్యాల

శనివారం | 19 జూలై 2025

పేజీలు 8


శ్రీశైలానికి తగ్గిన వరద..

## కొనసాగుతున్న విద్యుత్ ఉత్పత్తి



శ్రీశైలం డ్యాం( ఫైల్‌ఫోటో)

2లో

## నేడు స్వచ్ఛాంధ్రా - స్వర్ణాంధ్రా

- బంగారు కుటుంబాల దత్తత కార్యక్రమం వేగవంతం చేయండి
- నిర్ధేశించిన లక్ష్యాల మేరకు ఇళ్ల నిర్మాణాలు పూర్తి కావాలి
- ఎమ్మిగనూరు హౌసింగ్ ఏ ఈ కి షోకాజ్ నోటీసులు
- దుడ్డి పంచాయతీ సెక్రటరీ పై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు
- కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



సమావేశంలో మాట్లాడుతున్న కర్నూలు కలెక్టర్ పి.రంజిత్ బాషా

2లో


సూర్య దినపత్రికకు 19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు..





ఐ.వి పక్కీరారెడ్డి
సీనియర్ తెలుగుదేశం నాయకుడు



ఐ.వి ఉగ్రసేనా రెడ్డి
మండల తెలుగుదేశం అధ్యక్షుడు



కాట్రెడ్డి మల్లికార్జున రెడ్డి
బనగానపల్లె మార్కెట్‌యార్డు ఛైర్మెన్



చల్లా విజయభాస్కర్ రెడ్డి
తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి

ప్రజల పక్షాన నిలబడి నిజాలను నిర్భయంగా ప్రచురిస్తూ
ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొని వస్తున్న
నేటీ దిన పత్రిక సూర్యకు, యాజమాన్యానికి
మా ప్రియతమ నాయకులు సమాజమే
దేవాలయంగా భావించి నిత్యం
ప్రజా సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేస్తున్న జలదాత
బనగానపల్లె అపర భగీరథుడు నియోజకవర్గ ప్రజల
ఆశా జ్యోతి పేదల పాలిట పెన్నిధి
రాష్ట్ర రోడ్లు భవనాల మరియు మౌళిక వసతుల శాఖా మంత్రి
బి.సి జనార్ధన్ రెడ్డి గారికి,
అధికారులకు, పాఠకులకు, విలేకరులకు, స్నేహితులకు
సూర్య దినపత్రికకు .. 19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు..
ఇట్లు
అవుకు మండలం ప్రజలు

సూర్య



# నేడు స్వచ్ఛాంధ్రా- స్వర్ణాంధ్రా

**కర్నూలు, మేజర్ న్యూస్ బ్యూరో :** నేడు నిర్వహించనున్న స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణాంధ్రకార్యక్రమంలోప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడంథీమ్ తో నిర్వహిస్తున్నామని, ఇందులో భాగంగా ప్లాస్టిక్ కాలుష్య నివార ణచర్యలు చేపట్టాలనిజిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర, పి 4 పాలసీ,తల్లికి వందనం,హౌసింగ్,ఉపాధిహామీఅమలుఅంశాలపైస్పెషల్ ఆఫీసర్లు, డివిజన్, మండల స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ వారం ప్లాస్టిక్ కాలుష్య నివారణ పైప్రజల్లో అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకో వాలన్నారు.అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్లాస్టిక్ వస్తువుల వాడకా న్ని తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.పారిశుద్ధ్యంకు సంబంధించి ఇంటింటి చెత్త సేకరణ ప్రతిరోజు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడైనా ట్రై సైకిల్ రిపేర్ లు ఉంటే చేయించాలని, ట్రై సైకిల్స్ చోట కొత్తవి కొనుగోలు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు.పి-4కి సంబం ధించినిర్వహిస్తున్న గ్రామ సభల్లో బంగారు కుటుంబాల జాబితాను పరిశీలించి,అర్హులైన వారితో తుది జాబితాను తయారు చేయాలని, అలాగే ఆ కుటుంబాలకు చేయూత అందించే మార్గదర్శులను కూడా గుర్తించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతి బం గారు కుటుంబానికి మార్గదర్శిని గుర్తించి మ్యాపింగ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తదుపరి జూలై 21 నుండి ఆగస్టు 5 వ తేది వరకు బంగారు కుటుంబాలుగా గుర్తించిన వారి అవసరా లపై సర్వే నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న బంగారు కుటుంబాల దత్తత ను ఈ నెలాఖరు లోగాపూర్తిచేయాలన్నారు.నిర్దేశించిన లక్ష్యాలమేరకుఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.11706 ఇళ్ళ నిర్మాణాలు లక్ష్యంగా నిర్ణయించగా 7964 ఇళ్లు పూర్తయ్యాయని 3742 ఇల్లు ఇంకా పూర్తి కావాల్సిందని కలెక్టర్ తెలిపారు. ఆదోని డివిజన్లో 1796, పత్తికొండ డివిజన్లో 1241,కర్నూలు డివిజన్ లో 705 ఇళ్ళ నిర్మాణాలు పూర్తి కావలసిందని ఆయా డివిజన్ల ఆర్డీవోలు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి పెట్టి ఇల్ల నిర్మాణాలు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఆప్షన్ త్రీ కింద ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయని కాంట్రాక్టర్లకు నోటీసులు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ఎమ్మిగనూరు మండలంలో 202 పెండింగ్ఉన్నాయని,గత వారంలో ఒక్క ఇంటి నిర్మాణం మాత్రమే పూర్తి చేయడం ఏంటని కలెక్టర్ హౌసింగ్ ఏఈ పై అసహనం వ్యక్తం చేశారు. సంబంధిత ఏఈకి షోకాజ్ నోటీసులు ఇవ్వాలని కలెక్టర్ హౌసింగ్ పిడిని ఆదేశించారు. మంత్రాలయం, ఆలూరు, పత్తికొండ సబ్ డివిజన్ల లో పురోగతి చాలా వెనుకబడి ఉందని, సంబంధిత హౌసింగ్ డిఈలను వివరణ కోరాలని హౌసింగ్ పీడీని ఆదేశించారు.తల్లికి వందనంకు సంబంధించి వచ్చిన గ్రీవెన్స్ లో భూమి ఎక్కువగా ఉందని, లేని ఆస్తులు రావడం, కరెంట్ బిల్లు ఎక్కువగా ఉందని, ఇన్కమ్ టాక్స్ తదితర ఫిర్యాదులు వచ్చాయని, ప్రత్యేక శ్రద్ధ వహించి ఈ అర్జీలను పరిష్కరించాలని కలెక్టర్ ఆదే శించారు.భూమికి సంబంధించి 2783 అర్జీలు వచ్చాయని, అం దులో ఇంకా 700 పెండింగ్ ఉన్నాయని, వాటిల్లో ఎక్కువ శాతం కర్నూలు అర్బన్ , రూరల్, కల్లూరు లో పెండింగ్ ఉన్నాయని, 3 రోజులలోపు వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత మండలాల తహసిల్దార్ లను ఆదేశించారు. ఫోర్ వీలర్ కి సంబంధించిన గ్రీవెన్స్ లు 545 ఉన్నాయని, 301 పెండింగ్లోఉన్నాయని,వాటిని కూడా త్వరితగతిన పరిష్కరించాల న్నారు. అదే విధంగా ఇన్కమ్ టాక్స్ కి సంబంధించిన గ్రీవెన్స్ లను కూడా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికా రులనుఆదేశించారు.ప్రతి కుటుంబానికి 100 రోజుల పని దినాలు కల్పించడం, సగటు వేతనాన్ని అందించడం అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. శానిటేష న్ అంశంలో కోసిగి మండలం దుడ్డి గ్రామంలో ఐవీఆర్ఎస్ ద్వారా నెగెటివ్ ఫీడ్ బ్యాక్ వచ్చిందని, అందుకు సంబంధించిన యాక్షన్ టేకెన్ నివేదికనుఇవ్వడంతో పాటు సంబంధిత పంచాయతీ సెక్రట రీ పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిపిఓ ను ఆదేశించారు. అదే విధంగా చిప్పగిరి మండలం బెల్డోన గ్రామంలో కూడా నెగటివ్ ఫీడ్ బ్యాక్ వచ్చిందని, అక్కడకు వెళ్ళి ఎంక్వైరీ చేసి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎంపిడిఓను ఆదేశించారు.వీడియో కాన్ఫరె న్స్లో డిఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ, సిపిఓ హిమ ప్రభాకర్ రాజు, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, హౌసింగ్ పీడీ చిరంజీవి, డ్వామా పిడివెంకటరమణయ్య, డిఇఓ శామ్యూల్పాల్ పాల్గొన్నారు.

## తుమ్మలపెంట గ్రామంలో సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమం

**– పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన మంత్రి బి.సి**

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్:** కొలిమిగుండ్ల మండలం తుమ్మలపెంట గ్రామంలో సుపరి పాలన తొలఅడుగు కార్యక్ర మానికి రాష్ట్ర రోడ్లు భవనాలు మరియు మౌళిక వసతుల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి హాజరయ్యారు. గ్రామానికి విచ్చేసిన మంత్రికి గ్రామ ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో తొలి ఏడాది విజయవం తంగా పూర్తి చేసిన నేపథ్యంలో సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి గతేడాది కాలంలో కూటమి ప్రభుత్వం అందించిన అభివృద్ధి సంక్షేమంతో కూడిన సుప రి పాలన గురించి ప్రజలకు వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామికి కట్టుబడి ఆర్థిక ఇబ్బందులున్నా సూపర్ సిక్స్లో భాగంగా అన్ని పథకాలను అమలు చేస్తున్నట్లు ఆయన



అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తున్న దృశ్యం

తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల రామేశ్వరరెడ్డి, వి.ఆర్.లక్ష్మీ రెడ్డి,పెట్నికోట హుస్సేన్రెడ్డి,నంద్యాల ప్రసాద్,చిన్నప్పరెడ్డి, నాయకులు,కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అనుమతి లేని బోట్లు తిప్పితే చర్యలు

**సూర్య వార్తా కథనానికి స్పందన**

**కొత్తపల్లి,మేజర్న్యూస్ :** కృష్ణానది పరివాహక ప్రాంతంలో ఎలాంటి అనుమతులు లేకుండా మరబోట్లను తిప్పినట్లయితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై జయశేఖర్ హెచ్చరించారు. ఈ నెల 15న సూర్య దినపత్రికలో కృష్ణానదిలో భయం భయంగా పడవ ప్రయాణం అనే శీర్షిక ప్రచురితమైంది. ఈ వార్తకు స్పందించిన ఎస్సై జయశేఖర్ శుక్రవారం సిబ్బందితో వెళ్లి సిద్దేశ్వరం వద్ద బోట్ తిప్పుతున్న ప్రాం తాన్ని పరిశీలించారు. ఎలాంటి అనుమతులు లేకుండా మరబో ట్లను తిప్పుతుండటంతో వెంకటేశ్వర్లుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ ప్రాంతంలో తిప్పుతున్న ఇంజన్ బోట్ను కూడా సీజ్ చేశామన్నారు. జలాశయంలో అలలు అధికంగా ఉండటంతో అనుమతి లేని మర బోట్లను తిప్పరాదని హెచ్చరించారు. ఉన్నతా ధికారుల ఆదేశాల మేరకు కేసు నమోదు చేసుకొని బోట్లను సీజ్ చేశామన్నారు.



## 64మంది ఆకతాయిలకు కౌన్సిలింగ్

**కర్నూలు క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలో మహిళలు, విద్యార్థుల పట్ల ఈవ్టీజింగ్, ఆక తాయి పనులకు పాల్ప డే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసు కుంటామని, ఇప్పటి వరకు 64మందికి కౌన్సిలింగ్ చేసినట్లు



కౌన్సిలింగ్ ఇస్తున్న పోలీసులు

జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. కర్నూలు డిఎస్పీ జె బాబు ప్రసాద్, సిఐలు మహేశ్వర్ రెడ్డి, విజయలక్ష్మిల ఆద్వర్యంలో 11 మంది మఫ్టీ పోలీసు బృందాలతో యాంటీ ఈవ్టీజింగ్ బీట్లను ఏర్పాటు చేశారు. నగరంలోని ప్రభుత్వ, ప్రైవేటు హాస్టల్స్, షాపింగ్ మాల్స్, రైల్వే స్టేషన్ తదితర పరిసన ప్రాంతాలలో మఫ్టీ పోలీసు బృందాలు తనిఖీ చేసినట్లు తెలిపారు.పోలీసులు కౌన్సిలింగ్ చేసిన తర్వాత కూడా ఈవ్టీజింగ్కు పాల్పడినట్లయితే ఆకతాయి విద్యార్థులపై కేసులు నమోదు చేస్తామని దీంతో ఉద్యోగ అవకాశాలు కోల్పోతారన్నారు. ఎవరైనా ఈవ్ టీజింగ్కు పాల్పడితే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

## శ్రీశైలానికి తగ్గిన వరద .. కొనసాగుతున్న విద్యుత్ ఉత్పత్తి

**★ జూరాల నుండి 30వేలు, సుంకేసుల నుండి 32వేల క్యూసెక్‌లు**

**★ విద్యుత్ ఉత్పత్తి అనంతరం సాగర్‌కు 68వేల క్యూసెక్‌లు**

**కర్నూలు, మేజర్న్యూస్‌బ్యూరో :** శ్రీశైలం జలాశయానికి వరద చేరిక భారీగా తగ్గింది. జూరాల నుండి 303,61 క్యూసెక్‌ల వరద వస్తోండగా, సుంకేసుల డ్యాం నుండి 32 వేల క్యూసెక్‌ల వరద నీరు శ్రీశైలం చేరుకుంటోంది. మరో వైపు విద్యుత్ ఉత్పత్తిని రెండు తెలుగు రాష్ట్రాలు కొనసాగిస్తున్నాయి. విద్యుత్ ఉత్పత్తి అనంతరం 67,793 క్యూసెక్‌ల నీటిని సాగర్‌కు తరలిస్తున్నారు. కుడి విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలో 32,478 క్యూసెక్‌లు, ఎడమ విద్యుత్ కేంద్రంలో 35,315 క్యూసెక్‌ల నీటిని విద్యుత్ ఉత్పత్తి కోసం వినియోగిస్తున్నారు. శుక్రవారం సాయంత్రానికి 881 అడుగుల మేర 193.85 టిఎంసిల నీరు నిల్వ ఉంది. గురువారం సాయంత్రానికి195.66 టిఎంసిల నీరు నిల్వ ఉండగా, ఒక్క రోజులో రెండు టిఎంసిల నీరు తగ్గింది. హెచ్ఎన్ఎస్ఎస్‌కు 675 క్యూసెక్‌లు పంపింగ్ చేస్తుండగా, పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ ద్వారా రాయలసీమకు 20వేల క్యూసెక్‌ల నీటిని విడుదల చేస్తున్నారు. ఇక శుక్రవారం బనకచర్ల నుండి ఎస్సార్బీసికి 5వేల క్యూసెక్‌ల నీటిని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి విడుదల చేశారు.

# అదుపుతప్పి చెట్టుకు ఢీకొన్న కారు

**ఒకరు మృతి, ఒకరికి తీవ్ర గాయాలు**



చెట్టుకు ఢీకొన్న కారు దృశ్యం

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగ నూరు మండలం ఎర్రకోట గ్రామ సమీ పంలో ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి చెట్టుకు ఢీకొన్న సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ప్రయా ణిస్తున్న గుజరాతి లక్ష్మీబాయి తలకు బల మైన గాయం కావడంతో మృతి చెందింది. వివరాలు ఎలాఉన్నాయి.కర్నూలు నుంచి ఎమ్మిగనూరు మీదుగా కర్ణాటక ప్రాంతం సిరుగుంప ప్రాంతానికి బంధువులకు మాట్లాడడానికి వెళ్తుండగా వీరు కారు అదుపుతప్పి చెట్టుకు ఢీకొంది. ఈ కారులో ప్రయాణిస్తున్న భార్యాభర్తలు రామకృష్ణ కు కుడికాలు విరిగి గాయంకాగా,ఆయన భార్య గుజరాతి లక్ష్మీబాయి మృతి చెందింది. కర్నూలులోని రామకృష్ణ బంగారం దుకాణం వ్యాపారం చేస్తున్నారని తెలిపారు. వీరికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# రైల్వేస్టేషన్‌లో చైన్ స్నాచింగ్

**- రెండు తులాల బంగారు చైన్ అపహరణ**



చైన్ దొంగిలించుకొని వెళ్లుతున్న చైన్‌స్నాచర్

**కర్నూలు క్రైం, మేజర్ న్యూస్:** కర్నూలు రైల్వే స్టేషన్ లో కోనసీమకు చెందిన లక్ష్మీ ప్రసన్న అనే మహిళ గుంటూరు ఎక్స్ప్రెస్ రైలులో ప్రయాణిస్తుండగా గుర్తు తెలియని ఆగంతకుడు ఆమె మెడల నుంచి చైను లాకెళ్లిన సంఘటన కర్నూలు రైల్వే స్టేషన్లో జచోటు చేసుకుంది..రైల్వేపోలీసులు తెలిపినవివరాల మేరకు.. తూర్పుగోదావరి జిల్లా మొగలికుదురుకు చెందిన మృత్యుంజయరావు లక్ష్మీ ప్రసున్నాంబాలు పుణ్యక్షేత్రా లు తిరుగుతూ శుక్రవారం మధ్యాహ్నం కర్నూలు రైల్వే స్టేషన్‌కి వచ్చి కర్నూలు నుంచి మార్కాపురం వెళ్లేందుకు అహ్మదాబాద్ గుంటూరు ఎక్స్ప్రెస్‌ను ఎక్కారు. వీరిని గమనించిన గుర్తు తెలియని ఆగంతకుడు లక్ష్మీ ప్రసున్నాంబా కంట్లో కారంకొట్టి ఆమె మెడలో ఉన్న చైను లాక్కెళ్ళినందుకు ప్రయత్నించగా ఆమె గట్టిగా అరవడంతో సగం చైన్ ఆగంతకుడి చేతిలోకి వెళ్ళడంతో ఎత్తుకెళ్లాడు. బాధితులు వెంటనే రైలు దిగి కర్నూలు రైల్వే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని రైల్వే సీఐ శ్రీనాథ్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా రైల్వే సీఐ శ్రీనాథ్ రెడ్డి రైల్వేలో ప్రయాణించే ప్రయాణికులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని,కొత్త వారిని ఎవ్వరిని నమ్మవద్దని,తమ వస్తువులను జాగ్రత్తగా పెట్టుకోవాలని సూచించారు.

## కూటమి పాలనలో ప్రజలు ఆనందంగా జీవిస్తున్నారు..

**మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ**

**డోన్, మేజర్న్యూస్:** 2024 సార్వత్రిక ఎన్నికలలో రాష్ట్ర ప్రజలు ముక్తకంఠంతో రాక్షసపాల న నుండి విముక్తి చెంది నేడు కూటమి పాలనలో ప్రజలు ఆనందంగా జీవిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా 17వ రోజు శుక్రవారం పట్టణంలోని 3వ వార్డు మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ, తెలుగుదేశం పార్టీ నాయకులు కలిసి ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం గడిచిన ఏడాది కాలంలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాల గురించి ప్రజలకు కరపత్రాల రూపంలో అందించి వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోట్రికే వెంకటఫణిరాజ్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధి పై సమీక్ష

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :**జిల్లాలో పపర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడానికి ఎన్నో అవకాశాలు ఉన్నాయని తద్వారా ఈ రంగంలో ఎన్నో ఉపాధి అవకాశాలు ఏర్పడుతాయని ఆ దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో జిల్లాలో వివిధ పర్యాటక ప్రదేశాల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పర్యాటక అభివృద్ధి మండలి సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు గత సమావేశంలో చర్చించిన అంశాలు, వాటికి తీసుకున్న చర్యలు, ఇంకా చేపట్టాల్సిన పనులపై కలెక్టర్ సమీక్షించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్ధేశం చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పర్యాటక రంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. జిల్లాలో ఎక్కడా లేని విధంగా 24పర్యాటక ప్రదేశాలు ఉన్నాయని వాటిని అభివృద్ధి చేయడం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. బెలుం గుహలలో బ్రిడ్జి త్వరగా పూర్తి చేయాలని అక్కడ నీటి వసతికి ఇబ్బంది లేకుండా చూడాలని సిసి కెమెరాల ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. నంద్యాలలో 2 ఎకరాలు, శ్రీశైలంలో 50 ఎకరాలు, సంగమేశ్వరంలో 10 ఎకరాలు,


**పర్యాటక అభివృద్ధిపై అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ రాజకుమారి**

నొస్సంలో 5 ఎకరాలు, బోయలతాడిపత్రిలో 2 ఎకరాలు, అవుకు బెలుంలకు సంబంధిత భూమి వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. జిల్లాలోని అన్ని పర్యాటక ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచాలని స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించి పర్యాటక ప్రదేశాలను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ అంశాలలో చర్చించి తగు సూచనలు జారీ చేశారు. ఈసమావేశంలో డిఎఫ్ఓ అనురాగ్ శర్మ, పర్యాటక ఇన్‌చార్జి అధికారి సత్యనారాయణ, డిపిఆర్ఓ పురుషోత్తం, డిజిపి ఎస్ఈ ప్రతాప్, టూరిజం అధికారులు, ఇంజనీర్లు, ఆర్కియాలజీ, ఎండోమెంట్, కెసి కెనాల్, ఎడ్యుకేషన్, హోటల్ అసోసియేషన్, స్పోర్ట్స్ అధికారులు పాల్గొన్నారు.

డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవలో రోగులకు అన్ని వైద్య సేవలు అందించాలి:డాక్టర్ ఎన్‌టిఆర్ వైద్య సేవ కింద రోగులకు అన్ని వైద్య సేవలు ఉచితంగా ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా వైద్యాధికారులకు సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ రాజకుమారి కలెక్టరేట్‌లోని తమ చాంబర్‌లో డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవ స్కీం కింద వైద్యాధికారులతో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైద్య అభివృద్ధికి అధిక నిధులు ఖర్చు చేయడం జరుగుతుందని, వైద్య సేవ కింద రోగులకు ఉచితంగా వైద్య సేవలు అందించాలన్నారు. జిల్లాలో ఐవిఆర్ ఎస్, మెడికల్ ఆడిట్ కేసులకు సంబంధించి రివ్యూ చేయడం జరిగింది. మొత్తం 12 కేసులకు సంబంధించి ఆసుపత్రుల ద్వారా అమౌంట్ రోగులకు ఇప్పించడం జరిగింది. ఇక నుంచి వైద్య సేవ కింద రోగుల నుంచి ఎలాంటి డబ్బులు వసూలు చేయరాదని అన్ని వైద్య సేవలు ఉచితంగా ఇవ్వాలన్నారు. అలా చేయని యెడల పదింతల వరకు అపరాధ రుసుం విధించడంతో పాటు ఆసుపత్రి లైసెన్సు రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. కన్సల్టేషన్ చార్జీలు, ఇన్వెస్టిగేషన్‌కు, ఎమర్జెన్సీ సేవలు పూర్తి ఉచితంగా అందించాలన్నారు. ఈకార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ, డిసిహెచ్ఎస్ డాక్టర్ లలిత, ఎన్టీర్ వైద్య సేవ జిల్లా కో ఆర్డినేటర్ రూపేంద్రనాథ్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## పచ్చదనంపై అవగాహన ర్యాలీ



**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని శ్రీచైతన్య పాఠశాల బ్రాంచ్-2 ఆధ్వర్యంలో గ్రీన్ ఇండియా మిషన్ ప్రొగ్రామ్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో కలిసి పచ్చదనంపై అవగాహన భారీ ర్యాలీని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీచైతన్య పాఠశాల బ్రాంచ్ -2 ప్రిన్సిపల్ ధూపాని విజయలక్ష్మి, డీన్ దస్తగిరి,స్మార్ట్ లివింగ్ ప్రొగ్రామ్ ఇన్‌చార్జి ఖాజాలు ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పుట్టిన రోజు, పెళ్ళి రోజు సందర్భంగా ఒక మొక్కను నాటి, ఆ మొక్కను సంరక్షించాలని ప్రజలకు సూచించారు. పరిసరాలు పరిశుభ్రతతో పాటు పచ్చదనం ఎంతో అవసరమని, చెట్లు ప్రాణ వాయువైన ఆక్సీజన్‌ను అందిస్తాయని, పండ్ల చెట్లు ఫలాలు అందిస్తాయని తెలిపారు. అనంతరం ప్రిన్సిపల్, డీన్‌లు మొక్కలు నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో ఏవో జునైద్, ఆర్ఐ కోటయ్య చౌదరి, ఏజీఎం సురేష్, అత్యధిక సంఖ్యలో విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## అమరావతి నగర్ అభివృద్దే మా ధ్యేయం : కౌన్సిలర్ లలితమ్మ



**ఆదోని, మేజర్ న్యూస్ :** ఆదోని మున్సిపాలిటీ పరిధిలోని 35వ వార్డు అమరావతి నగర్ హైస్కూలు, ఎలిమెంటరీ స్కూలు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో వార్డు కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ ఆధ్వర్యంలో వివిధ రకాల పండ్ల మొక్కలు, వేపచెట్లను దాదాపు వంద మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ లలితమ్మ మాట్లాడుతూ, ఒక విద్యార్థి చదువుకుంటే ఆ కుటుంబం ఒక మొక్కను పెంచి పెద్ద చేస్తే ఆ మొక్క ఇచ్చే ఆక్సిజన్ వలన ప్రకృతి అంత బాగుపడుతుందని ఎమ్మెల్యే డాక్టర్ పి.వి. పార్థసారధి చెప్పిన మాటలను గుర్తు చేశారు. అంతేకాకుండా మొక్కలు నాటడమనేది మొక్కుబడిగా కాకుండా నాటిన ప్రతి మొక్క బ్రతికేలా మనందరి బాధ్యత తీసుకోవాలని కాలనీ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆదోనిగ్రీనరీ క్లబ్ చైర్మన్ లలితమ్మ, వైస్ చైర్మన్ డాక్టర్ వినీత మాట్లాడుతూ, క్లబ్ సభ్యులందరూ కూడ ఇటువంటి కార్యక్రమాలు చేయడానికి ఎప్పుడు సంసిద్ధంగా ఉంటామని మొక్కలు నాటిన తరువాత పెంచే బాధ్యత కాలనీ ప్రజలతోపాటు మేము అవసరమైన సహాయ సహకారాలు మా గ్రీనరీ క్లబ్ తరఫున అందజేస్తామన్నారు. హైస్కూలు ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు శివజ్యోతి, ప్రసన్న కుమారి, బసవరాజు, ఉమా కోటేశ్వరమ్మ, సచివాలయం అడ్మిన్ నాగబాబు, సిబ్బంది ఎలిమెంటరీ స్కూలు హెడ్మాస్టర్ రాముడు వారి సిబ్బందితో పాటు బిజెపి సౌత్ జోన్ అధ్యక్షుడు మహబూబ్ బాషా, పరుశురాం, పూల రఘు, కాశీం సాహెబ్, పాల్గొన్నారు.

## జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

**- నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్**

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాది అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా నంద్యాలలో జులై 21న స్థానిక ఆత్మకూరు బస్టాండ్ సమీపంలోని ఎన్‌టీఆర్ షాదీఖానాలలో ఉదయం 9 గంటలకు మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ తెలిపారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్)లో జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్‌ను డిస్ట్రిక్ స్కిల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీకాంత్‌రెడ్డి, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ సుబ్బన్న, స్కిల్‌హబ్ కోఆర్డినేటర్ మస్తాన్‌వలి,11వ, 36వ వార్డుల టీడీపీ ఇన్‌చార్జీలు ఆఫ్జల్, మారుతి, నాయకులు మహమ్మద్ హుసేన్‌లతో కలిసి ఎన్ఎండీ ఫిరోజ్ పోస్టర్లను విడుదల


**జాబ్‌మేళా పోస్టర్‌ను విడుదల చేస్తున్న దృశ్యం**

చేశారు. ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గ, చుట్టుపక్కల ప్రాంతాల నిరుద్యోగ యువతీ, యువకులకు నిర్వహించనున్న జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. 11 కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొనబోతున్నాయని, 550కిపైగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. నిరుద్యోగులు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని ప్రతి నెల జాబ్‌మేళాను నిర్వహిస్తామని అన్నారు. ఐదేళ్ళల్లో 20 లక్షల ఉద్యోగాలు టీడీపీ హాయంలో కల్పించడమే ధ్యేయంగా మంత్రి లోకేష్ సారథ్యంలో ఖచ్చితంగా సాధిస్తామని తెలిపారు.

## అమీర్ మియ్యా భవనం సామర్థ్య స్థితి పై తనిఖీ


**తనిఖీలు చేస్తున్న దృశ్యం**

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలోని పాతబస్తి చిదంబరావు వీధిలో శిథిలావస్థలో ఉన్న అమీర్ మియ్యా భవనాన్ని శుక్రవారం బెంగళూరుకు చెందిన బ్యూరో వెరిటాస్ ప్రై.లి సంస్థ తనిఖీ చేసింది. పురాతన భవనం ప్రమాదమని భావించి నగరపాలక సంస్థ సదరు భవన సామర్థ్య స్థితిపై బ్యూరో వెరిటాస్ ద్వారా పరీక్షలు నిర్వహిస్తుంది. 2-3రోజుల పాటు ఈ సర్వే కొనసాగనుంది. అనంతరం బ్యూరో వెరిటాస్ నివేదిక ఆధారంగా నగరపాలక అధికారులు అవసరమైన చర్యలు తీసుకోనున్నారు. ఈ కార్యక్రమంలో బ్యూరో వెరిటాస్ సంస్థ ప్రతినిధులు, పట్టణ ప్రణాళిక విభాగ సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో నాణ్యమైన ఎరువులు

**ఉమ్మడి కర్నూలు జిల్లా డిసిఎంఎస్ ఛైర్మెన్ వై.నాగేశ్వరరావుయాదవ్**


**మాట్లాడుతున్న వై.నాగేశ్వరరావుయాదవ్**

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ః** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు కొరత లేకుండా నాణ్యమైన ఎరువులను అందుబాటులో ఉండేలా అన్ని చర్యలు తీసుకుందని, కావున అధికారులు సైతం రైతులకు ఇబ్బందులు తెలత్తకుండా ఎరువులను సక్రమంగా అందించాలని ఉమ్మడి కర్నూలు జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ వై.నాగేశ్వరరావుయాదవ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని పాత విజయటాకీస్ సమీపంలో ఎరువుల గోడౌన్‌ను ఉమ్మడి కర్నూలు జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ వై.నాగేశ్వరరావుయాదవ్ చేతుల మీదుగా ప్రారంభించి అనంతరం రైతులకు యూరి యా 45 కేజీల బ్యాగు రూ.266లు, 50 కేజీల డిఏపి బ్యాగు రూ.1,350లుగా రైతులకు అందజేశారు. డిసిఎంఎస్ జిల్లా మేనేజర్ రాజేష్, ప్యాపిలి డిసిఎంఎస్ మేనేజర్ శరణ్య, మాజీ ఎంపిపి తొప్పెల శ్రీనివాసులు, మాజీ సింగిల్ విండో ఉపాధ్యక్షులు నడిగడ్డ నాగేంద్ర, గొల్ల రామ్మోహన్‌యాదవ్, కోదండరామయ్యయాదవ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చక్ర హాస్పిటల్ గుర్తింపు రద్దు చేయండి

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** నిర్లక్ష్యపు వైద్యం వల్ల మహిళ మృతికి కారణమైన శ్రీ చక్ర హాస్పిటల్‌ను సీజ్ చేసి, ఆసుపత్రి యాజమాన్యం, వైద్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు శుక్రవారం జిల్లా ఇంచార్జ్ వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ భాస్కర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలోని ప్రైవేటు ఆసుపత్రులలో డబ్బుకిచ్చే విలువ మనిషి ప్రాణానికి ఇవ్వడం లేదన్నారు. ఆసుపత్రులలో జరిగే అవినీతి, అక్రమాలపై పర్యవేక్షణ లోపం ఉందన్నారు. మరణాలపై జిల్లా యంత్రాంగం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తుందన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు నిర్లక్ష్యం వీడి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. మృతురాలి కుటుంబానికి న్యాయం జరగాలని కోరారు. యాజమాన్యం ఇచ్చే ముడుపులకు ఆశపడి తూతూ మంత్రంగా విచారణ జరిపితే ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో శ్రీచక్ర ఆసుపత్రిని సీజ్ చేసేంతవరకు ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి బీసన్న, నగర నాయకులు అఖిల్ తదితరులున్నారు.


**వినతిపత్రం అందచేస్తున్న ఏఐవైఎఫ్ నాయకులు**

## శ్రీవాసవీమాతకు డ్రై ఫ్రూట్స్‌తో అలంకరణ



**ప్యాపిలి, మేజర్‌న్యూస్ః** ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని 23వ రోజు ప్యాపిలి పట్టణంలోని అమ్మవారిశాల నందు శుక్రవారం ఆర్య వైశ్య మహిళలు శ్రీవాసవిమాత అమ్మవారిని డ్రైఫ్రూట్స్‌తో సుందరంగా అలంకరించి, అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారికి అర్చకులు వేదమంత్రాలతో కుంకుమార్చన, అభిషేకం జరిపించారు.

## కంప చెట్లను తొలగించండి


**వినతి పత్రాన్ని ఇస్తున్న నాయకులు**

**దేవనకొండ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వరిముక్కల గ్రామ రహదారిలో అడ్డంగా పెరిగిన ముళ్ల కంప చెట్లను తొలగించాలని గ్రామ టిడిపి నాయకులు నాగేశ్వరావు,విష్ణువర్ధన్ రెడ్డి శుక్రవారం యంపిడిఒ జ్యోతికి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా మా గ్రామ రహదారికి అడ్డుగా ముళ్ల కంప చెట్లు పెరగడంతో ప్రయాణానికి తీవ్ర ఇబ్బందులకు గురవుతునామన్నారు. ప్రయాణ సమయంలో రహదారి కనిపించకపోవడం వలన పలువురు ప్రమాదాలకు గురవుతున్నారని ఈ విషయంపై ఇప్పటికే స్థానిక అధికారులకు పలు మార్లు విన్నవించుకున్నా ఫలితం లేదన్నారు. కాబట్టి గ్రామ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వెంటనే కంప చెట్లను తొలగించాలని కోరారు.

సూర్య www.suryaa.com



# సిఎం సార్..న్యాయం చేయండి


మంచాన పడ్డ హుస్సేన్ బాషా(ఫైల్‌ఫోటో)

- న్యాయం చేయండి మహాప్రభో
- ప్రభుత్వ సేవకుడి సమస్యపై అధికారుల నిర్లక్ష్యం
- బ్రెయిన్ క్యాన్సర్ అనారోగ్యంతో అవస్థలు
- మూడు సంవత్సరాలు మంచానికే అంకితం
- 33ఏళ్లు ప్రభుత్వ సర్వీస్
- ఆరు నెలల ఫుల్ జీతం శూన్యం తర్వాత ఆఫ్ జీతం అటకెక్కింది
- సతాయించిన పాత డిడి హరికృష్ణ
- కొత్త డిడికి ఫైల్ ఇవ్వని జూనియర్ అసిస్టెంట్లు
- పలుమార్లు స్పందనకు ఇచ్చినా పరిష్కారం శూన్యం
- అధికార లాంఛనాలలో నిర్లక్ష్యం


అవార్డు అందుకుంటున్న జలాలి హుస్సేన్ బాషా(ఫైల్‌ఫోటో)


న్యాయం చేయాలంటూ తిరిగి అలసిపోయి ఆసుపత్రి పాలైన భార్య

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ అధికారులు ప్రజలను సతాయించడం సర్వసాధారణం అయితే ప్రభుత్వానికి 33ఏళ్లు సర్వీస్ అందించిన సర్వే భూ రికార్డ్స్ శాఖ సూపరింటెండెంట్ (ప్రభుత్వ ఉద్యోగి)ని ప్రభుత్వ ఉద్యోగులే పట్టించుకోని వైనం కర్నూలు, నంద్యాల జిల్లాలలో చోటు చేసుకుంది. కర్నూలు నగరంలోని అబ్బాస్ నగర్‌లో జలాలి రహీ మున్నీసా బేగం, జలాలి హుస్సేన్ బాషలు జీవనం సాగిస్తున్నారు. వారికి ఒక కొడుకు, ఒక కూతురు, హుస్సేన్ బాషా, కర్నూలు, అనంతపురం, నంద్యాల, చిత్తూరు జిల్లాలలో సర్వే భూ రికార్డు శాఖలో సూపరింటెండెంట్‌గా 33సం॥లు విధులు నిర్వహించి ప్రభుత్వం ద్వారా బెస్ట్ ఎంప్లాయ్ అవార్డు అందుకు న్నారు. 2023లో బ్రెయిన్ క్యాన్సర్‌తో అనారోగ్య పరిస్థితి వల్ల ఆగస్టు నెలలో విడుదలకు హాజరు కాలేదు. కుటుంబ పరిస్థితుల రీత్యా చికిత్స నిమిత్తం మెడికల్ బిల్స్ జీతం ప్రభుత్వం నుండి రాలేదు. ఉద్యోగుల జీఓ ప్రకారం ఆరు నెలలు ఫుల్ జీతం అందాల్సి ఉండగా తర్వాత ఆఫ్ జీతం అందాల్సింది అయితే ఏదీ అందలే దు. ఆరోగ్య పరిస్థితి విషమంగా మారడంతో నివాసముంటున్న ఇంటిని రూ.30లక్షలకు విక్రయించి మెరుగైన వైద్యం అందించాం. 2023 ఆగస్టు 7న సర్జరీ జరిగింది. మెడికల్ బిల్లులు, జీతానికి సంబంధించి వందలసార్లు ఆర్‌డి ఆఫీస్ చుట్టూ తిరిగిన ప్రయోజనం శూన్యం ఈ సమస్యపై న్యాయం కోసం మంగళగిరికి ఆరుసార్లు విజయవాడకు వెళ్లారు వారు మీ జిల్లాలోని సంబంధిత శాఖను సంప్రదించమన్నారని దీంతో నంద్యాల జిల్లాలోని ఎడి ఆఫీస్‌ను ఆశ్రయించినా దానికి లెక్కేలేదు గతంలో విధులు నిర్వహించిన ఏడి హరికృష్ణ, జూనియర్ అసిస్టెంట్లు జునేద్, కళావతిలు ఎంత సతాయించారో చెప్పుకోలేని పరిస్థితి. ప్రస్తుత ఏడి జయరాజు న్యాయం చేయాలని జూనియర్ అసిస్టెంట్లను ఫైల్ తెమ్మంటే ఫైల్ లేదని అంటున్నారు. అనారోగ్యంతో మంచానికి పడ్డ మనిషిది ఒక బాధ న్యాయం జరగక మనోవేదన. స్థానిక టిడిపి ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి సంబంధిత అధికారులకు ఎనిమిది సార్లు ఆదేశించారు. జూలై నెల 2025 3వ తేదీన కోలుకోలేక హుస్సేన్ బాష మృతిచెందారని, 33ఏళ్లు అంతకరణశుద్ధితో ప్రభుత్వ ఉద్యోగం నిర్వహించిన చివరి దశలో అధికార లాంఛనాలకు నోచుకోలేదు. న్యాయం జరగక భర్త మరణంతో మనోవేదనకు లోనై ఆరోగ్య పరిస్థితి దెబ్బతిని ఆర్ఆర్ హాస్పిటల్ నందు వైద్యం తీసుకుంటున్నట్లు జలాలి హుస్సేన్ బాష భార్య రహీ మున్నిసాబేగం ఆవేదన చెందుతున్నారు. 10నెలల క్రితం విఆర్‌ఎస్‌కి అప్లై చేశారు. ఈ విషయంపై సిఎం చంద్రబాబునాయుడుకు వినతిపత్రం అందచేశారు. ఇప్పటికైనా ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు చొరవ తీసుకుని ప్రభుత్వం నుండి ఉండవలసిన ఆర్థిక ప్రయోజనాలను అందించి మా కుటుంబాన్ని ఆదుకోవాలని జలాలి రహీ మున్నీసా బేగం కోరుకుంటున్నారు.

## పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే


శిలాఫలకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** కల్లూరు అర్బన్ చెన్నమ్మ సర్కిల్ నందు 32, 35, 36 వార్డులకు సంబంధించి రోడ్ వైండింగ్, రూ.1కోటి15లక్షల విలువ గల పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి శుక్రవారం భూమిపూజ చేశారు. కల్లూరు అర్బన్ 37వ వార్డు రేడియో స్టేషన్ దగ్గర 50లక్షలతో కాలువ పనుల నిర్మాణానికి, 41వ వార్డు సిద్ధార్థ హోమ్స్ నందు రూ.15లక్షలతో కాలువల నిర్మాణానికి. 30 వ వార్డు శరీన్ నగర్ సుంకులమ్మ దేవాలయం నుండి హంద్రీ వరకు రూ.50లక్షలతో కాలువల నిర్మాణానికి భూమిపూజ చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గ అభివృద్దే తన ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ విశ్వనాథ్, వివిధ శాఖల అధికారులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తారాస్థాయికి చేరిన టిడిపి–వైసిపి నాయకుల మధ్య గొడవ

**ః– కార్పొరేటర్ యూనుస్‌పై హత్యాయత్నం కేసు నమోదు**


మహబూబ్ ఖాన్‌ను పరామర్శించిన టిడిపి కార్పొరేటర్లు, నాయకులు

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** నగరంలోని పాతబస్తీలో తెలుగుదేశం, వైసిపి నాయకుల మధ్య గొడవ తారాస్థాయికి చేరడంతో పాటు వైసిపి పార్టీకి చెందిన 10వ వార్డు కార్పొరేటర్ యూనుస్,వైసిపి కార్యాలయ ఇంచార్జ్ జావిద్‌లపై వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో హత్యాయత్నం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గురువారం రాత్రి 10గంటల సమయంలో ఖుబుసూరత్ మసీదు వద్దనున్న వైసిపి 10వ వార్డు కార్యాలయం ధ్వంసమైన సంఘటనకు సంబంధించి టిడిపి 10వ వార్డు ఇంచార్జ్ కడక్‌పురకు చెందిన మహబూబ్ ఖాన్ అతని అనుచరులు మహమ్మద్ ఖాన్, కలాం, సోయల్‌లపై ఆస్తినష్టం కేసు నమోదు కాగా, మహబూబ్ ఖాన్ కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మహబూబ్ ఖాన్, మహమ్మద్‌లను వైసిపికి చెందిన యూనుస్, జావిద్‌లు కత్తులతో దాడి చేసి ఇరువురి తలలను గాయపరచడంతో వారిద్దరిపై హత్యాయత్నం కేసు నమోదు చేశామని వన్‌టౌన్ సిఐ రామానాయుడు తెలిపారు. మహబూబ్ ఖాన్, మహమ్మద్ ఖాన్‌లు వైసిపి కార్యాలయం ముందు బైక్‌పై వెళుతుండగా యూనుస్, జావిద్‌లో కత్తులతో దాడి చేసి చంపుతామని బెదిరించడం జరిగిందని, దానికి కోపోద్రేకులైన మహబూబ్ ఖాన్ అనుచరులు ఆఫీస్‌పై దాడికి పాల్పడ్డారని దాడిలో వైసిపి కార్యాలయానికి సంబంధించిన రూ.30వేల సామాగ్రి ధ్వంసమైందని, టిడిపికి చెందిన మహబూబ్ ఖాన్, మహమ్మద్ ఖాన్‌లను చంపుతామని బెదిరించి కత్తులతో దాడి చేసి తీవ్ర గాయాలపాలు చేసినట్లు తెలిపారు. ఇరు పార్టీల వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వన్‌టౌన్ సిఐ తెలిపారు. అదేవిధంగా ఆ ప్రాంతంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండ ఉండేందుకు పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేశామన్నారు. ఇదిలావుండగా ధ్వంసమైన వైసిపి కార్యాలయాన్ని మాజీ ఎమ్మెల్యే ఎస్‌వి మోహన్‌రెడ్డి, నగర మేయర్ బివై రామయ్యలు సందర్శించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌కు వెళ్లి దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని సిఐను కోరారు. టిడిపి ఇంచార్జ్ మహబూబ్ ఖాన్‌కు గాయాలు కావడంతో టిడిపి నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, రాష్ట్ర నాయకులు,రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు మన్సూర్ అలీ ఖాన్, టిడిపి కార్పొరేటర్ పరమేష్, పరామర్శించారు. అయితే ఈ గొడవ ఎటు నుండి ఎటువైపు వెళుతుందోనని స్థానిక ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. దీనిపై పోలీసులు గట్టి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## మిట్టకందాలలో పర్యటించిన జిల్లా మలేరియా అధికారి

**సూర్య కథనానికి స్పందన**

**పాములపాడు మేజర్ న్యూస్ :** విష జ్వరాలతో అల్లాడు తున్న చిన్నారులు అనే వార్త కథనం శుక్రవారం నేటీ దినపత్రిక సూర్యలో ప్రచురితమైన విషయం పాఠకుల కు విధితమే..ప్రచురితమైన కథనానికి జిల్లా మలేరియా అధికారి చంద్రశేఖర రావు స్పందించి శుక్రవారం జిల్లా మలేరియా అధికారి చంద్రశేఖర రావు, మిట్టకందల గ్రామాన్ని పర్యటించారు. ఈ సందర్భంగా వారు సీజనల్ వ్యాధులు మరియు అంటూ వ్యాధులపై పంచాయతీ సిబ్బంది ద్వారా వివరాలు సేకరించారు. గ్రామంలో ప్రతి ఇంటిని పరిశీలించి దోమల లార్వాలను పరిశీలించి నీటి తొట్లను తొలగించారు. ప్రతిరోజు ఇంటింటికి తిరిగి జ్వర సర్వేలను నిర్వహించాలని రక్త పూత నమూనాల సేకరించాలని పారిశుద్ధ్య నివారణ కార్యక్రమాలు చేపట్టాలని వైద్య సిబ్బందిని మరియు పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. విధి నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు చేసిన పారిశుద్ధ్య సిబ్బంది పై కఠినచర్యలు తీసుకుంటామన్నారు.




## బనకచర్ల నుంచి ఎస్‌ఆర్‌బీసీకి నీటిని విడుదల


పూజలు చేసి నీటిని విడుదల చేసిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

**పాములపాడు,మేజర్‌న్యూస్ :** జలహారతి కార్యక్రమంలో భాగంగా బనకచర్ల కాంప్లెక్స్ నుంచి ఎస్సార్బీసీ కాలువకు కృష్ణా జలాల విడుదల కార్యక్రమం శ్రీశైలం ఎమ్మెల్యేలు బుడ్డా రాజశేఖర్ రెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్యల ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి, బీసీ జనార్ధన్ రెడ్డి హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో సహచర ఎమ్మెల్యేలతో కలిసి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి కృష్ణమ్మకు జలహరతి ఇచ్చి, పసుపు, కుంకుమ సమర్పించారు. అనంతరం బనకచర్ల కాంప్లెక్స్ వద్ద రైతులు, శ్రీశైలం ఎమ్మెల్యేలు బుడ్డా రాజశేఖర్ రెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్యలతో కలిసి మంత్రి బీసీ బటన్ నొక్కి ఎస్సార్బీసీ కాల్వకు నీరు విడుదల చేశారు. తదనంతరం ఎమ్మెల్యేలతో కలిసి, ఎస్సార్బీసీ కాలువలో కృష్ణమ్మ ప్రవాహాన్ని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ,నేడు పోతిరెడ్డి పాడు నుంచి గోరుకల్లు రిజర్వాయర్ కు నీరు వదులుతున్న క్రమంలో ఇక్కడకు రావడం ఆనందదాయకరంగా ఉందన్నారు. ఎగువన కురిసిన వర్షాలతో కృష్ణా జలాలు చాలా మందుగానే రావడం శుభ పరిణామం.. ప్రకృతి కూడా సహకరిస్తోందన్నారు. నాటి ఎన్టీఆర్ నుంచి నేటి చంద్రబాబు వరకు.. టీడీపీ హాయాంలోనే స్థానికంగా ప్రాజెక్టులు ప్రారంభించి, పూర్తి చేసి రాష్ట్రానికి నీళ్లు ఇవ్వగలుగుతున్నామని,గతంలో గోరుకల్లు ప్రాజెక్టును ఎన్ని ప్రభుత్వాలు మారినా పూర్తి చేయలేకపోయారన్నారు. 2014 -19 లో టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు రూ. 300 కోట్లకు పైగా నిధులు ఖర్చు పెట్టి, పెండింగ్ పనులు పూర్తి చేశారని,తొలుత 6 టీఎంసీలతో మొదలు పెట్టి, తర్వాత పెంచుకుంటూ నేడు 12 టీఎంసీలకు ఈ ప్రాజెక్టు సామర్థ్యం పెంచడం అసామాన్య విషయమని అన్నారు. రాయలసీమ ప్రాంతంపై ఉన్న అవగాహన, సీమ ప్రాంత ప్రజలు, రైతుల పట్ల ఉన్న చిత్తశుద్ధితో పనిచేస్తున్నామన్నారు. కేవలం ఆదాయం కోసం మట్టి పనులు మాత్రమే చేసి, గాలేరు - నగరి సుజల స్రవంతి పనులను నాడు గాలికొదిలేశారన్నారు. 2014 -19 మధ్య కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ఎస్సార్బీసీ, జీఎన్ ఎస్ఎస్ కాలువను బాగు చేశాం,ఈ ఏడాది ఇబ్బంది లేకుండా రూ. 2.35 కోట్ల నిధులను అత్యవసరంగా తీసుకొచ్చి, గోరుకల్లు రిజర్వాయర్ మరమ్మతులు చేపట్టామన్నారు. కాల్వ విస్తరణ, నిర్వహణ కోసం, స్థానికంగా తీర్మానం చేస్తే, దాదాపు రూ. 22 కోట్లు ప్రభుత్వం విడుదల చేసింది.. వీటిని కూడా కాంట్రాక్టర్ల ద్వారా కాకుండా ఆ శాఖ ద్వారానే ఖర్చు పెడుతున్నామ న్నారు. తామంతా సీమలో చివరి ఎకరానికి కూడా సాగునీరు ఇవ్వాలనే తాపత్రయంతో పనిచేస్తున్నామన్నారు. ప్రాజెక్టులు పూర్తి చేసినా, సాగునీటి రంగంలో ఇన్ని కోట్ల నిధులు ఖర్చు పెట్టిన ఘనత టీడీపీదే అన్నారు. కొంతమంది సాగునీటి ప్రాజెక్టుల కమీషన్ల కోసం నాడు పనిచేశారని,మేము ప్రజల కోసం పనిచేస్తున్నామన్నారు. రబీ అయినా, ఖరీఫ్ అయినా రైతులు నీటిని వృథా కానివ్వకుండా సద్వినియోగం చేసుకునే విధంగా అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులు, నీటి సంఘాల ఛైర్మన్లపై ఉంటుందని,ప్రతి చుక్క నీటిని ఒడిసి పట్టుకుని, ఆఖరి పంటకు సాగునీరు అందించేందుకు అందరూ పనిచేయాలని మంత్రి బిసి సూచించారు.

## సమయపాలన ఖచ్చితంగా పాటించాలి

**– ఎంపీడీవో గోపీకృష్ణ**

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** సచివాలయ సిబ్బంది ఉదయం సమయపాలన పాటించి సమయానికి సచివాలయ విధులకు హాజరు కావాలని, హాజరు కాని వారిపై చర్యలు తప్పవని ఎంపీడీవో గోపీకృష్ణ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తాటిపాడు గ్రామంలో ఉన్న సచివాలయంను ఆకస్మికంగా ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయ పలు రికార్డులను, హాజరు పట్టిని పరిశీలించారు. సచివాలయంకు వచ్చే ప్రజలకు ఇబ్బంది కలగకుండా తగిన సమయంలోనే పనులు చేసి వారిని పంపించాలని వారి సూచించారు.

# పేదరికాన్ని రూపుమాపేందుకే పీ-4

## - మంత్రి ఎన్ఎండి ఫరూక్



మాట్లాడుతున్న మంత్రి ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోని పేదరికాన్ని రూపుమాపడమే లక్ష్యంగా స్వర్ణ ఆంధ్ర 2047 విజన్ ప్లాన్‌లో భాగంగా ప్రభుత్వం పి-4 విధానాన్ని రూపొందించిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. శుక్రవారం ఎన్టీఆర్ షాదిఖానాలో జరిగిన మార్గదర్శుల అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి ఫరూక్ పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ఇప్పటికే బంగారు కుటుంబాలను ప్రాథమికంగా సర్వే ద్వారా గుర్తించడం జరిగిందన్నారు. అందుకు సంబంధించి తుది జాబితాను త్వరలోనే తెలియజేస్తామన్నారు. స్వర్ణాంధ్ర జీరో ప్రావర్టీ పి-4 ద్వారా ఎంపిక చేసిన బంగారు కుటుంబాల జాబితాను మరోసారి పునః పరిశీలన చేసి మార్పులు చేర్పులతో తుది జాబితాను తయారు చేయనున్నట్లు తెలిపారు. ఆగస్టు నాటికి తుది జాబితాలో ఉన్న బంగారు కుటుంబాలను మార్గదర్శకులఉ దత్తత తీసుకునేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందన్నారు. మార్గదర్శుల సహాయ సహకారాలతో బంగారు కుటుంబాలను కూడా ఉన్నత స్థానానికి తీసుకుని రావడానికి కార్యాచరణ ప్రణాళికలు తయారు చేస్తున్నామన్నారు. బంగారు కుటుంబాలను ఆర్థికంగానే కాకుండా చదువు, వైద్యం, ఇతర మౌళిక సదుపాయాలపరంగా అభివృద్ధి చేసేందుకు మార్గదర్శులు తోడ్పాటును అందిస్తారని తెలిపారు. ఈకార్యక్రమంలో కమిషనర్ శేషన్న, అసిస్టెంట్ కమిషనర్ వెంకటదాసు, పి-4 సభ్యులు చాబోలు ఇలియాస్, పబ్బతి వేణు, నంద్యాల, గోస్పాడు ఎంపీడీఓలు, నంద్యాల, ఎమ్మార్వో, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి మండలంలో భారీ వర్షం



**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** కొత్తపల్లి మండలంలోని అన్ని గ్రామాలలో శుక్రవారం తెల్లవారు జామున భారీ వర్షం కురిసింది. దీంతో వాగులు, వంకలు పొంగిపొర్లాయి. ఆయా పంట పొలాల్లో వర్షంపు నీరు వచ్చి చేరింది. ఎండిపోతున్న పంటలకు ప్రాణం పోసినట్లైంది. దీంతో రైతన్నలు సంతోషం వ్యక్తం చేశారు.

# రాయలసీమ వాసులకు త్రాగు,సాగునీరు టీడీపీతోనే సాధ్యం



**గోనెగండ్ల, మేజర్‌న్యూస్ :** రాయలసీమ ప్రాంతా ప్రజలకు, రైతులకు తాగు, సాగునీటి పుష్కలంగా అందించాలంటే ఒక్క టీడీపీతో సాధ్యం అని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వీరంపల్లి గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి టీడీపీ చేపట్టిన పలు సంక్షేమ పథకాలను వివరించారు. ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం లో రాయలసీమ లోని ఏ ప్రాజెక్టు కు కూడా నిధులు కేటాయించలేదని ప్రస్తుతం సీఎం చంద్రబాబు ప్రాజెక్టులకు నిధులు కేటాయి లస్తు వాటిని పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నాడని అన్నారు. గ్రామాలో సైతం తాగునీటి కోసం నిధులు విడుదల చేస్తున్నారని తెలిపారు. ఎంవిఎస్ స్కీం కింద రూ.19.5 కోట్లుతో 14 గ్రామాలకు తాగునీటి పథకంను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. డుదల అయ్యాయని తెలిపారు. చదువుకునే ప్రతి విద్యార్థికి తల్లికివందనం కింద రూ.13వేలు అందిం చామని, ఆర్ సీ ద్వార మహిళలకు ఉచిత బస్సును కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఎర్పడిన ఏడాది కాలంలో అభివృద్ధి పనులు ఏమి జరిగాయి. ఇంకా ఏమి జరుగుతాయో ప్రజలకు వివరించారు. ఏడాది కాలంలో గోనెగండ్లలోని మండలంలోని పలు గ్రామాలలో రూ.4.65 కోట్లతో సీసీ రోడ్డు, డ్రైనేజి ఏర్పాట చేశారని తెలిపారు. ఆర్డిఎస్ కెనాల్ ద్వార మన ప్రాంతంలో 40వేల ఎకరాలకు నీరు అందిస్తుందని క్యాబినెట్లో సీఎం ఆర్డీఎస్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారన్నారు. రాయలసీమ ప్రాంతంలోని అన్ని ప్రాజెక్టలను హర్తి చేసేందుకు టీడీపీ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తిరుపతయ్యనాయు డు, మల్లయ్య, రమణ, రాంపురం రఫిక్, వీరంపల్లి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# మోసపూరిత మేనిఫెస్టోను ప్రజలకు అర్థమయ్యేలా వివరించండి

## - మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి



**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వ మోసపూరిత మేనిఫెస్టో ఏడాది కాలంలో హామీల అమలులో ప్రభుత్వం చేసిన మోసాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని, ఉద్యోగులు కూటమి నాయకుల మాటలు విని పేదప్రజలకు అన్యాయం చేస్తే సహించేది లేదని నంద్యాల జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఓర్వకల్లులోని జివేశ్వర స్వామి కళ్యాణ మండపంలో వైసిపి మండల అధ్యక్షుడు శ్రీరెడ్డి చిన్నా రెడ్డి ఆధ్వర్యంలో బాబు షూరిటీ-మోసం గ్యారెంటీపై మండల స్థాయి విస్తృత సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డికి వైసిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు, కార్యకర్తలు కూటమి అరాచకాలపై వివరించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ మోసాలను ప్రజలందరికి గుర్తు చేయడానికి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో రీకాలింగ్ చంద్రబాబుస్ మేనిఫెస్టో కార్యక్రమం చేపట్టాలన్నారు. చంద్రబాబు సూపర్‌సిక్స్ మేనిఫెస్టో కాదు డూప్‌సిక్స్ మేనిఫెస్టో అని ఎద్దేవ చేశారు. ఐదేళ్లు అధికారంలోఉంటామనే ధైర్యంతో చంద్రబాబు, లోకేష్‌లు రెడ్‌బుక్ రాజ్యాంగం పేరుతో చేస్తున్న ఆగడాలకు హద్దే లేకుండా పోయిందన్నారు. పరిశ్రమలను పూర్తి చేసిన ఘనత వైసిపి పార్టీదేనన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందన్నారు. అనంతరం బాబు షూరిటీ-మోసం గ్యారెంటీ అనే క్యూఆర్ కోడ్ కలిగిన గ్యారెంటీ బాండ్లను ఆవిష్కరించారు. సాయంత్రం గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఎన్నికల మేనిఫెస్టోలో చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లు సంతకాలు చేసి త్రికరణ శుద్ధితో హామీలు అమలు చేస్తామని ఇచ్చిన గ్యారెంటీ బాండ్లను ప్రజలకు చూపిస్తూ ప్రజలకు అర్థమయ్యేలా బాబు షూరిటీ-మోసం గ్యారెంటీ అంటూ వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, ఎంపిపి తిప్పన్న, జడ్‌పిటిసి రంగనాథ్ గౌడ్, వైస్ ఎంపిపి పద్మనాభరెడ్డి, కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు జికె వెంగన్న, వివిధ హోదాల్లో ఉన్న పార్టీ అధ్యక్షులు, మాజీ సింగిల్‌విండో చైర్మన్లు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌టీఆర్ వచ్చాకే..

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** సుదీర్ఘకాలం సిఎంగా ఉన్న చంద్రబాబునాయుడు రాయలసీమ ప్రాంతంలో ఏ ప్రాజెక్టులు చేపట్టారో ప్రజలకు బహిరంగంగా చెప్పాలని వైసిపి మాజీ ఎమ్మెల్యే గండికోట శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలోని ఎస్‌వి కాంప్లెక్స్‌లో ఉన్న వైకాపా జిల్లా కార్యాలయం నందు వైకాపా కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్‌వి మోహన్ రెడ్డి, కర్నూలు మేయర్ బివై రామయ్య, డిప్యూటీ మేయర్ రేణుక, వైకాపా రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్‌రెడ్డిలతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ 40ఏళ్ల ఇండస్ట్రీ అని చెప్పుకునే వ్యక్తి రాయలసీమ ప్రాంతంలో ఎలాంటి ప్రాజెక్టులను పూర్తి చేయలేకపోయారన్నారు. తన సొంత నియోజకవర్గం కుప్పానికి నీళ్లు ఇవ్వలేకపోయారని, జగన్మోహన్‌రెడ్డి ఆ మేరకు చర్యలు తీసుకుంటేనే కుప్పంకు నీళ్లు అందాయని ఆయన గుర్తు చేశారు. ఎన్‌టిఆర్ సిఎం అయ్యాక హంద్రీనీవా ప్రాజెక్టును ప్రారంభించారని ఆయన చెప్పారు. హంద్రీ నీవా సుజల స్రవంతి ప్రాజెక్టును 5 టిఎంసిల సామర్థ్యానికి తగ్గిస్తూ 1998లో జీఓ ఇచ్చిన విషయం మరచిపోయారా? అని చంద్రబాబును ఆయన ప్రశ్నించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక జలయజ్ఞం చేసి అనేక ప్రాజెక్టుల పూర్తికి కృషి చేశారని ఆయన చెప్పారు. చంద్రబాబు 5 టిఎంసిలకే పరిమితం చేసిన హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ ప్రాజెక్టును 40టిఎంసిలకు పెంచి సాగు, తాగునీటి ప్రాజెక్టుగా మార్చారని ఆయన చెప్పారు. 5వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే రాయలసీమకు నీరిచ్చే అవకాశం ఉండగా, 84వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి పోలవరం నుండి బనకచర్లకు గోదావరి నీటిని తరలిస్తామనడం ఇక్కడి ప్రజలను తప్పుదోవ పట్టించేందుకేనని, అమరావతిపైనే దృష్టి సారించారంటూ ప్రజల్లో అసంతృప్తి రగలకుండా చంద్రబాబు నదుల అనుసంధానం మాట మాట్లాడుతున్నారని ఆయన అన్నారు. దేశంలో ఏది ఎక్కువగా ప్రాచుర్యం పొందితే అది నేనే కనిపెట్టానంటూ వేదికలపైన ప్రసంగాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. చంద్రబాబుకు రాయలసీమపై నిజంగా చిత్తుశుద్ధి ఉంటే గుండ్రేవుల, వేదావతి, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కర్నూలులో హైకోర్టు ఏర్పాటుకు ఎందుకు మోకాలడ్డారో ప్రజలకు స్పష్టత ఇవ్వాలని కోరారు. నేషనల్ లా యూనివర్సిటీని కర్నూలులో ఎందుకు ఏర్పాటు చేయడం లేదన్నది ఇక్కడి ప్రజలు ప్రశ్నించాలని, వైకాపా ప్రభుత్వం ఏర్పాటు చేసిన మిగిలిన కార్యాలయాలను కూడా ఇక్కడి నుండి త రలించేస్తారని ఆయన హెచ్చరించారు. ఎవరో చేసిన మంచిని నేనే చేశానని చంద్రబాబునాయుడు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. మల్లన్న నుంచి వెంకన్న వరకు నీళ్లు తెప్పిస్తానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గడిచిన ఏడాదికాలంలో కేవలం వైసిపిపైన విమర్శలు చేశారే తప్ప ప్రజలకు ఏమి అభివృద్ధి చేశారో చెప్పడం లేదన్నారు. అనంతరం ఎస్‌వి మోహన్ రెడ్డి మాట్లాడుతూ కూటమి నేతలు గతంలో ఇచ్చిన రాయలసీమ డిక్లరేషన్‌పై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి మరిచి కేవలం సెల్ఫ్‌డబ్బాలకే సిఎం చంద్రబాబునాయుడు పరిమితమయ్యారని విమర్శించారు. ప్రతి నెలా చంద్రబాబునాయుడు రూ.4వేలు పింఛన్ ఇవ్వడానికి వచ్చి రూ.4కోట్ల ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ప్రజలకు మంచి చేయాలే తప్ప ప్రతిపక్షాల గొంతునొక్కే ప్రయత్నం చేయవద్దని హితవు పలికారు.




మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గండికోట శ్రీకాంత్ రెడ్డి

# మోసకారి బాబు మాటలు నమ్మొద్దు

## - మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** ఎన్నికల మ్యానిపెస్టోలో అమలుకు సాధ్యంకాని హామీలను ఇచ్చిన రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్న బాబును నమ్మ వద్దని ఆళ్ళగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో వైకాపా మండల కన్వీనర్ బుడ్డా చంద్రమోహన్‌రెడ్డి స్వగృహం వద్ద పార్టీ మండల నాయకుల సమావేశం శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గంగుల మాట్లాడుతూ 146 హామీలను ఇచ్చి ఇందులో 5 శాతం హామీలను కూడా నెరవేర్చడంలో చంద్రబాబు పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. జగన్ అలా కాకుండా ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చి తమ పథకాల అమలను గడప గడపకు తిరిగి జవాబుదారీగా పాలన సాగించిన ఘనత జగన్‌దేనని అన్నారు. జగన్ పథకాలను పేరు మార్చి బాబు కొనసాగిస్తున్నారని విమర్శించారు. రైతుల కోసం రూ.1750 కోట్లు వెచ్చించి వ్యవసాయ విద్యుత్‌ను పగటి పూట అందించిన ఘనత వైకాపాదేనని అన్నారు. ఈ నాలుగు సంవత్సరాల పాటు ప్రభుత్వ వైఖరిని ప్రతి ఒక్క కార్యకర్త ఎండగట్టాలని కోరారు. ఆళ్ళగడ్డ వైఎస్ఆర్ పార్టీ నాయకులు భూమా కిషోర్‌రెడ్డి మాట్లాడుతూ కరపత్రాల ద్వారా బాబు మోసాన్ని ప్రజలలో చర్చించి వారికి అర్థం అయ్యేరీతిలో ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. మండలంలో జులై 24 నుంచి ఆగస్టు 4వ తేదీ వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల నాయకులు పోచా రాధాకృష్ణారెడ్డి, మూసాని శివానందరెడ్డి, ఆరికట్ల శివరామకృష్ణారెడ్డి, గజ్జల కృష్ణారెడ్డి, పల్లె మహేశ్వరరెడ్డి, కూలూరు రామకృష్ణారెడ్డి, దేశం సోమశేఖర్‌రెడ్డి, అంబటి రమణయ్య, పడిగపాడు మాబూసా, షేక్షావలిరెడ్డి, సాయిరెడ్డి, బాలిరెడ్డి, పేరెడ్డి సుబ్బారెడ్డి, అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న గంగుల బిజేంద్రారెడ్డి

# కోవెలకుంట్ల మార్కెట్ యార్డు చైర్మెన్‌గా మధులత

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** కోవెలకుంట్ల మార్కెట్ యార్డుకు చైర్మన్‌గా ఎస్సీ మహిళకు కేటాయించడంతో ఎట్టకేలకు అధికారులు మండలంలోని పొట్టిపాడు గ్రామానికి చెందిన మధులతను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గత కొన్ని రోజుల నుంచి కోవెలకుంట్ల మార్కెట్ యార్డు చైర్మన్ పదవి కోసం నియోజకవర్గంలోని కోవెలకుంట్ల, సంజామల, కొలిమిగుండ్ల మండలాలకు చెందిన టీడీపీ నాయకులు విశ్వప్రయత్నం చేశారు. అయితే ఆ పదవి కోవెలకుంట్ల మండలంలోని పొట్టిపాడు గ్రామానికి చెందిన సింగిల్ విండో అధ్యక్షుడు భువన సుబ్బారెడ్డి వర్గానికి చెందిన మధులతను యార్డు చైర్మన్ పదవి వరించింది.



మార్కెట్ యార్డు చైర్మన్ మధులత

# తెలుగు గంగ నుండి పంట కాలువలకు నీరు విడుదల

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** తెలుగు గంగకాలవ 28వబ్లాక్ ద్వారా పంట కాలువలకు తెలుగు ప్రాజెక్టు చైర్మన్ సంజీవ్ కుమార్ రెడ్డి డిసి చైర్మన్ సిగ్న రెడ్డి ఈ ఈ జోహార్ రెడ్డి డిఈ గురుమూర్తి అనిల్ కుమార్‌రెడ్డిజలహారతి ఇచ్చినీటిని విడుదలచేశారు. ఈ సందర్భంగా ఈఈ జోహార్‌రెడ్డి మాట్లాడుతూ ఈపంటకాలవల ద్వారా బాసి పల్లె,ఆలమూరు,మిట్టపల్లె,కృష్ణాపురం,తిప్పన పల్లె,చిన్నబోధలం, పెద్దభోదనం,తోడేండ్లపల్లె, మద్దూరు,గ్రామాలవరకునీవు పంటలకు ఉపయోగపడుతుందన్నారు. శాసన సభ్యురాలు భూమాఅఖిలప్రియ ఆదేశాల మేరకు రైతులుపంటలు ఎక్కడ నష్టపోకుండా నీటిని విడుదల చేశామనితెలిపారు. ఈకార్యక్రమ ంలో ఏఇ మోహన్ కృష్ణారెడ్డి వినయ్‌కుమార్‌తెలుగుదేశం పార్టీనాయకులు రమణారెడ్డి కృష్ణాపురం శివారెడ్డి బాచేపల్లి హరినాథ్ రెడ్డి కృష్ణాపురం రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


నీటిని విడుదల చేస్తున్న దృశ్యం

# రైతులకు యూరియా పంపిణీ


రైతులకు ఎరువులు పంపిణీ చేసిన టిడిపి నాయకులు

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల పరిధిలోని మేకడోనా గ్రామంలో స్థానిక రైతు భరోసా కేంద్రం వద్ద శుక్రవారం ఆ గ్రామ టిడిపి నాయకులు. హజరత్‌వలి. రాఘవరెడ్డి. గౌస్ మోద్దీన్, వడ్లఖాజ, మాజీ ఎంపిటిసి కొండయ్య. కాళ్ళఉశేని ఆధ్వర్యంలో పలువురు రైతులకు యూరియా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతులకు ఎక్కడ లేని విధంగా యూరియాతో పాటు కాంప్లెక్స్ ఎరువులు కూడా అందజేయడం జరుగుతుందని వారు తెలిపారు. అలాగే ప్రభుత్వ నిబంధనల మేరకే యూరియా. కాంప్లెక్స్ ఎరువులు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు రైతాంగానికి అందచేయడం జరుగుతుందని వారు తెలిపారు. కావున రైతులు కూడా సకాలంలో తీసుకొని వెళ్ళాలని వారు రైతులను కోరారు.

# బనగానపల్లెలో "వన్ డే స్పేస్ ఎడ్యుకేషన్ క్యాంప్" కార్యక్రమం



స్పేస్ ఎడ్యుకేషన్ కార్యక్రమం దృశ్యం

**బనగానపల్లె, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు విద్యా రంగంలో వినూత్న ఆవిష్కరణలకు వీలు కల్పించే విధంగా రాష్ట్ర పెట్టుబడులు,మౌలిక సదుపాయాలు,రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆలోచనల మేరకు.. నేడు బనగానపల్లె నియోజకవర్గంలో రాష్ట్రంలోనే తొలిసారిగా "ఒకరోజు స్పేస్ ఎడ్యుకేషన్ క్యాంప్"ను లాంఛనంగా ప్రారంభించడం జరిగిందని ఏపీ సైన్స్ సిటీ సీఈవో కేశినేని వెంకటేశ్వర్లు నేడు బనగానపల్లె బాలికల పాఠశాలలోఈకార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు మార్గ నిర్దేశకత్వంలో.. విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచనలకు అనుగుణంగా.. మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అంతరిక్షం విజ్ఞానంపై సమగ్ర అవగాహణ కల్పించేందుకు నిర్వహిస్తున్నట్లు ఆయన ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్పేస్ రాకెట్స్ కు సంబంధించి పరికరాలను విద్యార్థులకు ప్రదర్శించి చూపించడం జరిగిందని తెలిపారు. అదే సమయంలో స్పేస్ సంబంధింత పరికరాలను కలపడం, విడదీయడం (డిస్ మ్యాండిల్)చేయడం కూడా ప్రాక్టీకల్ గా విద్యార్థులకు చూపించడం జరిగిందని తెలిపారు. అదే సమయంలో నేడు సమకాలీన ప్రపంచంలో డ్రోన్స్‌ను విరివిగా వినియోగిస్తున్న క్రమంలో, వాటిపై అవగాహన కల్పించి, దేశ రక్షణలో వాటి ఉపయోగాలను ప్రాక్టీకల్ గా విద్యార్థులకు చూపించారు.

**స్పేస్ పై అవగాహన కార్యక్రమం నిర్వహణపై మంత్రికి అభినందనలు :** ఈ వన్‌డే స్పేష్ ఎడ్యుకేషన్ క్యాంప్ ను బనగానపల్లె నిర్వహించేందుకు ప్రోత్సహించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డికి స్థానిక విద్యార్థులు, యువత,ఉపాధ్యాయులుకృతజ్ఞతలు తెలిపారు. ఇటువంటి ఎమ్మెల్యే, మంత్రి మా నియోజకవర్గం నుంచి ప్రాతినిథ్యం వహించడం మా అందరికీ అదృష్టమంటూ వారు సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సైన్స్ అండ్ టెక్నాలజీపై అవగాహన కల్పించడంతో పాటు, టెక్నాలజీ రంగంలో సమగ్రాభివృద్ధిని ప్రోత్సహించే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాలకు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ సైన్స్ సిటీ శ్రీకారం చుట్టిందనిఏపీ సైన్స్ సిటీ సీఈవో కే. వెంకటేశ్వర్లు తెలిపారు. తొలి విడతలో నేటి నుంచి ఆగష్టు 6 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేసిన 10 జిల్లాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ సైన్స్ సిటీ సీఈవో కె. వెంకటేశ్వర్లు, ముస్కాన్ కంపెనీ ప్రతినిధులు, సమగ్ర సర్వశిక్ష అభియాన్ అధికారులు, డిప్యూటీ డీఈవో డోన్, బనగానపల్లె మండలంలోని ప్రధానోపాధ్యాయులు, టీచర్లు పాలుపంచుకున్నారు.

# ఉమామహేశ్వరులను దర్శించుకున్న బి.సి ఇందిరమ్మ

**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్:** యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానం నందు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి సతీమణి బి.సి ఇందిరమ్మ స్వామి వారిని దర్శించుకున్నారు. వారు ఆలయానికి చేరుకోగానే ఆలయ అర్చకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామి వారికి ప్రత్యేక పూజలను నిర్వహించిన అనంతరం వారిని ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈ.ఒ పాండురంగారెడ్డి, యాగంటిపల్లె మౌళీశ్వర రెడ్డి, భరతుడు, శంకేశ్వర రెడ్డి, మల్లేశ్వర రెడ్డి, రామశేఖర్, ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.


బి.సి ఇందిరమ్మకు స్వాగతం పలుకుతున్న ఆలయ అర్చకులు

# ఘనంగా దేవమ్మ,మారెమ్మ అవ్వల కుంభోత్సవం



విశేష అలంకరణలో దేవమ్మ అవ్వదేవి, మారెమ్మ అవ్వ దేవాలయంలో భక్తుల సందడి

**హొళగుంద,మేజర్‌న్యూస్:** హొళగుందలో గ్రామ దేవతలైన దేవమ్మ అవ్వ,మారెమ్మ అవ్వ దేవతల కుంభోత్సవం కార్యక్రమం ఆషాడమాసం శుక్రవారం భక్తులు ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సమీపంలో ఉన్న పెద్ద బావి వద్ద గంగి పూజను నిర్వహించి బీరప్ప డోళ్ళు,మేళాతాళాలతో పురవీధుల గుండా ఊరేగించి ఘనంగా భక్తులు కుంభోత్స కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా దేవాలయాల్లో కుంభాలను ప్రతిష్టించారు. దేవతలకు ప్రత్యేకంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు. దేవతలను విశేషంగా అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో హజరై దేవతలకు నైవేధ్యాలను సమర్పించి గ్రామాన్ని ఎల్లావేళాల కాపాడుతు సంవృద్ధిగా వర్షాలను కురించి పాడి పంటలు చక్కగా పండేలా దీవించాలని దేవతలను మొక్కుకున్నారు. భక్తులతో దేవతల దేవాలయాల్లో సందడి నెలకొంది.

# చంద్రబాబుతోనే సుపరిపాలన సాధ్యం

**- టీడీపీ నాయకులు పైడెల పవన్ రెడ్డి, చవ్వా శివారెడ్డి,**

**- కొండాపురంలో సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమం**

**దొర్నిపాడుమేజర్,న్యూస్:** మండల పరిధిలోని కొండాపురం గ్రామంలో శుక్రవారం సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు పైడెల పవన్ రెడ్డి, చవ్వా శివారెడ్డీల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి వెళ్లి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు చేసిన అభివృద్ధికి సంబంధించిన కరపత్రాలను ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాగానే వృద్ధులకు, వితంతువులకు రూ. 4వేలు, వికలాంగులకు రూ. 6వేలు ఫించన్ పెంచిందని నియోజకవర్గాల్లో అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేసి ప్రతి ఇంటికి మూడు గ్యాస్ సిలిండర్లను ప్రతి విద్యార్థికి తల్లికి వందనం ద్వార రూ. 15వేలు, రైతు భరోసా కేంద్రం నుండి వచ్చే నిధులతోపాటు రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు ఇవ్వడం , ఆగస్టు 15వ తేదీ నుంచి జిల్లా పరిధిలో ప్రతి మహిళకు ఉచిత బస్సు సర్వీసు, యువతకు ఉద్యోగాలు, పారిశ్రామిక అభివృద్ధికి ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ లాంటి కార్యక్రమాలు గత సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం చేసిందని వారన్నారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం చేస్తుందని టి4 కార్యక్రమం ద్వార పేదలను ధనికులుగా చేసే కార్యక్రమం కూడా ఆగస్టు నుంచి మొదలవుతుందన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, టీడీపీ సీనియర్ నాయకుడు భార్గవరామ్‌నాయుడు , టీడీపీ యువనేత భూమా జగత్ విఖ్యాత్ రెడ్డీల ఆధ్వర్యంలో అభివృద్ధి పథంలో దూసుకెలుతుందని నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియతోనే సాధ్యమని వారన్నారు. కార్యక్రమంలో కొండాపురం గ్రామ టీడీపీ నాయకులు పైడెల పవన్ రెడ్డి, చవ్వా శివారెడ్డి, డిస్టిబ్యూటరీ కమిటి వైస్ ఛైర్మెన్ ఐరెడ్డి నాగలింగేశ్వర రెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు,గ్రామప్రజలు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న టీడీపీ నాయకులు పవన్ రెడ్డి, శివారెడ్డిలు

# ప్రభుత్వ సర్వేలపై అధికారుల సమీక్షా సమావేశం

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి. బెళగల్ మండలంలోఆదోని డివిజన్ డిఎల్ డిఓ మరియు మండల ప్రత్యేక అధికారి జివి రమణ రెడ్డి మండల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేకాధికారి మాట్లాడుతూ ప్రభుత్వ సర్వేలు పి4, ఐవిఎఫ్ కాల్,పారిశుధ్యం, ఉపాధి,పేదరిక నిర్మూలన వంటి సర్వేలపై అధికారులు పురోగతి సాధించాలని సూచించారు. సర్వేలను ఇప్పటికప్పుడు త్వరగతిన పూర్తి చేయాలనీ సూచించారు. ముఖ్యంగా పేదరిక నిర్మూలనలో భాగంగా దరిద్రరేఖకు దిగువున వున్న కుటుంబాలకు చేయూత నిచ్చేందుకు ప్రభుత్వం సంకల్పించిన పి4 సర్వేలో దిగువ కుటుంబల సమాచారంను పొందుపరిచి పూర్తి చేయాలనీ సూచించారు. ఉపాధి పని తీరు,గోకులం చెడ్,సిసి రోడ్లు,డ్రైనేజిల నిర్మాణం,పండ్ల తోటల నిర్మాణం, కొబ్బరి, జమ,బత్తాయి,సపోటా, నిమ్మ వంటి తోటలు సాగు విస్తీరం పెరుగుదలపై కృషి చేయాలనీ సూచించారు. మండల ప్రత్యేకాధికారి జివి రమణరెడ్డి, మండల తహశీల్దార్ వెంకటలక్ష్మి, ఎంపీడీఓ రాణెమ్మ, డిప్యూటీ ఎంపీడీఓ మహేశ్వరి,ఆయా గ్రామ సచివాలయ సెక్రటరీలు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలలో అకస్మీక తనిఖీలు

**దొర్నిపాడుమేజర్,న్యూస్:** మండల కేంద్రమైనదొర్నిపాడులో గలఎస్.ఎంఆగ్రో ఏజెన్సీ మరియు విజయలక్ష్మీ ఎరువులు మరియు పురుగుల మందుల దుకాణాలను స్టేట్ ఎక్స్టర్నల్ స్కార్ట్ టీం, ఎడిఎ నరసిం హా రెడ్డి, విజిలెన్స్ ఎస్.ఐ గోపాలుడు అక స్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరువులు, పురుగు మందుల రికార్డులను పరిశీలించారు. షాపు నందు గల ఎరువుల ధరల పట్టికను పరిశీలించారు. రైతులకు నాణ్యమైన ఎరువులను, పురుగుమందుల ను విక్రయించాలని నిషేధిత పురుగు మందులను షాపు యజమానులు రైతులకు విక్రయించరాదని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికా రిని ప్రమీళ, స్టేట్ ఎక్స్టర్నల్ స్కార్ట్ టీం, ఎడిఎ నరసింహా రెడ్డి,విజిలెన్స్‌ఎస్.ఐ గోపా లుడు, దుకాణాల యజమానులు పాల్గొన్నారు.


తనిఖీలో పాల్గొన్న స్టేట్ వ్యవసాయ సిబ్బంది

# నేడు జిల్లా వ్యాప్తంగా స్వర్ణాంధ్రా- స్వచ్ఛాంధ్రా

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 19వ తేదీన శనివారం జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించి జిల్లాను ప్లాస్టిక్ రహితం, చెత్తరహితంగా రూపొందించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను జిల్లా, డివిజన్, గ్రామస్థాయిలలో పటిష్టంగా నిర్వహించాలని అన్నారు. ప్లాస్టిక్‌ను అంతం చేయడం, స్వచ్ఛ కార్యక్రమాలను అమలు చేయడంలో విస్తృతంగా అవగాహన పెంచాలని అన్నారు. ఆయా శాఖలు వారికి నిర్దేశించిన లక్ష్యాలను 100 శాతం సాధించేందుకు కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో, మున్సిపాలిటీల్లో, పంచాయతీలలో ప్లాస్టిక్ కాలుష్యంపై అవగాహన పెంచి ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడానికి అన్ని శాఖలు సమన్వయంగా కృషి చేయాలని అన్నారు.

## చంద్రబాబు తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం



**తుగ్గలి,మేజర్‌న్యూస్ :** ఏడాది రాష్ట్ర ప్రభుత్వ సుపరిపాలన దేశానికే ఆదర్శమని ఆ పార్టీ కార్యనిర్వహణ రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర నీటి సంఘం అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి మండల అధ్యక్షుడుతిరుపాల్ నాయుడు అన్నారు.శుక్రవారం మండల పరిధిలోనిపగిడిరాయిగ్రామములో స్థానికటిడిపినాయకులు ఈశ్వర్ రెడ్డి,నక్కల దామోదర్, బాల్‌భాష సమక్షంలోసుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి టిడిపి కార్యక నాశనం చేసిందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రఅభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పర్లపల్లి సొసైటీ అధ్యక్షుడు అప్ప వేణు, మనోహర్ చౌదరి,కొత్తూరు చక్ర పాణి,డీలర్ రంగస్వామి, సీనియర్ మేటి రాము, డీలర్ సుంకన్న, కొత్తూరు శ్రీరాములు, ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ ఓబులేసు, మిద్దె రవి, సంఘాల కృష్ణ మిద్దె వెంకటేష్, ఉప్పర్లపల్లి మనోహర్,కంబగిరి లతోపాటు పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గండ్లేరు రిజర్వాయర్ ద్వారా నీరు విడుదల



నీటి విడుదల కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, టిడిపి నాయకులు

**ఆళ్లగడ్డ,మేజర్ న్యూస్:** గండ్లేరు రిజర్వాయర్ మరియు అహోబిలం 28వ లాక్ నుండి సాగునీటిని శుక్రవారం విడుదల చేశారు.. ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ఆదేశాల మేరకు తెలుగు గంగ ప్రాజెక్ట్ చైర్మన్ సంజీవ కుమార్‌రెడ్డి, తెలుగు గంగ ఈఈ జవహర్ రెడ్డి, డి ఈ గురు మూర్తిమరియుశజ్జరెడ్డి, టీడీపీ నాయకులు గంగమ్మకు జల హారతులు ఇచ్చి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ రైతులందరూ సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలని, రైతులకు సమయానికి నీరు అందించిన సీఎం చంద్రబాబు నాయుడు కి, ఎమ్మెల్యే భూమా అఖిలప్రియకి రైతుల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ శీలం హరికుమార్ రెడ్డి, ఆర్ .కృష్ణాపురం టిడిపి నాయకులు రఘురామిరెడ్డి, వెంకట శివారెడ్డి, తెలుగుగంగ ఏఇ లు అనిల్ కుమార్ రెడ్డి, మోహన కృష్ణారెడ్డి, జై వినయ్ కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్లు భాష, లింగన్న, గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లెల్సీ కాలువ వద్ద చెత్త తొలగింపు




**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** తుంగభద్ర దిగువ కాలువల నీటిప్రవాహంలో కొట్టుకొస్తున్న ఆకులు,ముళ్లుకంప. ప్లాస్టిక్ కవర్లు ఈత మట్టలు. తాటి మట్టలు పిచ్చి మొక్కలు వంటి చిన్నతుంభళం సిటి ట్యాంకు వద్ద పేరుకొని పోవడంతో అక్కడ నీరు స్థంబించి సక్రమంగా పారుదల కాకపోవడంతో వెంటనే ఇదిగమనించిన ఇరిగేషన్ శాఖ సిబ్బంది వర్క్ ఇన్స్పెక్టర్ ఓబులేసు. రెండవ రోజు లస్కర్లు గులాం మహమ్మద్. ప్రభుదాస్ అప్రమత్తమై శుక్రవారం జెసిబితో కాలువలో పేరుకొని పోయిన ముళ్లకంప. చెత్త చెదారాన్ని తొలగించారు. చెత్తను తొలగించెం దుకు సుమారుగా నాలుగైదు గంటల పట్టిందని లస్కర్లు తెలిపారు.

## శ్రీ చౌడేశ్వరీ అమ్మవారి ఆలయ అభివృద్ధికి విరాళం



విరాళం అందజేస్తున్న దృశ్యం

**బన గాన పల్లెరూరల్ మేజర్ ,న్యూస్:** నందవరంలో వెలిసిన సాక్షిమాత శ్రీ చౌడేశ్వరీ అమ్మవారి ఆలయ అభివృద్ధికి యర్రగుంట్ల గ్రామ వాస్తవ్యులు శేగిరెడ్డి వెంకట నాగేశ్వర రెడ్డి వారి ధర్మపత్ని విజయ వారి కుటుంబ సభ్యులు 50116 రూపాయలను ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మెన్ పి.వి కుమార్ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులకు అందజేశారు. ఆలయ అర్చకులు దాతలను ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు.

## పాఠశాలకు పూర్వ విద్యార్థి విరాళం



**గోనెగండ్ల, మేజర్‌న్యూస్ :** మండల పరిధి లోని పెద్దమరివీడు గ్రామంలో ని ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థి కాశీం రూ.10 వేలతో బిరువాకొని తాను చదివిన పాఠశాలకు విరాళంగా ఇచ్చారు.ఈసం దర్భంగా శుక్రవారం పాఠశాలకు బీరువాను ఇవ్వడంతో పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ దూదా బాషా, పూర్వవిద్యార్థి రంగస్వామి, కాశీం మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి చెందితే గ్రామం కూడా అభివృద్ధి చెందుతుందన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖారాలకు చేరాలని వారు ఆకాక్షించారు. పాఠశాలకు అన్ని వేళల తమ వంతు సహాకారం అందిసామని తెలిపారు.ప్రధానోపాధ్యాయులు సనీ తాబేగ్, ఉపాధ్యాయులు రామలింగం, పురుషోత్తం, గంగాధర్, నరసప్ప, లత గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## మున్సిపల్ శాఖ మంత్రి నారాయణకు ఘన స్వాగతం



మంత్రి నారాయణ కు శాలువా కప్పి సన్మానం చేస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పురపాలక శాఖ మంత్రి నారాయణ శుక్రవారం సాయంత్రం ఆళ్లగడ్డ కు వచ్చారు. ఆళ్లగడ్డకు వచ్చిన మంత్రి నారాయణకు ఎమ్మెల్యే స్వగృహం వద్ద భూమా అఖిలప్రియ, భార్గవరామ్ దంపతులు, తాలూకా యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువా కప్పి ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ నివాసంలో మంత్రితో భేటీ అయ్యారు. ఆళ్లగడ్డ మున్సిపాలిటీ అభివృద్ధి గురించి మంత్రితో చర్చించారు. అనంతరం మంత్రి నారాయణ, ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ పడకండ్ల లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని , సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిషోర్, సానిటరీ ఇన్స్పెక్టర్ బాలస్వామి, టౌన్ ప్లానింగ్ అధికారి విజయ, కౌన్సిలర్ హుస్సేన్ భాష, మండల కన్వీనర్లు శ్రీకాంత్ రెడ్డి, నరసింహారెడ్డి, సిద్ధి సత్యం, రంగనాయకులు టిడిపి నాయకులు రామ శేఖర్ రెడ్డి, అనంత రామసుబ్బారెడ్డి , మాజీ కౌన్సిలర్ సలాం తదితరులు పాల్గొన్నారు.

## భాగస్వామ్యులపై చర్యలకు కమిషనర్ ఆదేశాలు

**– సూర్య వార్తకు స్పందన**
**–రుద్రవరం నిధుల దుర్వినియోగం రూ. 2.13 కోట్లు**
**– ఈవోఆర్‌డి, డిఎల్‌పిఓలపై క్రమ శిక్షణ చర్యలు**
**– రెండు వారాల్లోగా నివేదిక సమర్పించాలని కలెక్టర్లకు ఆదేశాలు**
**– నిధులను రాబట్టాలని ఆదేశాలు**
**– ఆడిటర్లపైన క్రమశిక్షణ చర్యలు**


సూర్య
01 Feb 2025 - Page 1
రుద్రవరం మేజర్ పంచాయతీలో
రూ.1.82 కోట్ల నిధుల దుర్వినియోగం

ప్రచురితమైన సూర్య వార్తా కథనం

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** నంద్యాల జిల్లా ఆళ్ళగడ్డ నియోజకవర్గం రుద్రవరం మేజర్ పంచాయతీలో నిధులు దుర్వినియోగం జరిగినట్లు బయట పడింది. ఈ మేరకు పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ కృష్ణ తేజ ఉమ్మడి కర్నూలు జిల్లా కలెక్టర్ల నుంచి నివేదిక సమర్పించాలని ఆదేశాలు జారీ చేశారు. 2021 నుంచి 2025 మధ్య కాలంలో జరిగిన రూ. 2,13,83,297 కోట్లు బాధ్యుల నుంచి పంచాయతీ రాజ్ చట్టం 1994 ప్రకారం రీకవ రి చేయాలని అందులో పొందుపరచారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో రుద్రవరం మేజర్ పంచాయతీ లో నిధుల దుర్వినియోగం పై సూర్య దిన పత్రికలో నిధుల దుర్వినియోగం పేరుతో వార్తా కథనాన్ని అందించింది. ఇప్పటికే రుద్రవరం మేజర్ పంచాయతీ ఇఓ సుబ్బారావుపై సస్పెన్షన్ వేటు పడిన విషయం పాఠకులకు విధితమే. తాజాగా కమిషనర్ జారీ చేసిన ఉత్తర్వుల్లో ఆ సమయంలో పని చేసిన పంచాయతీ కార్యదర్శులతోపాటు స్పెషల్ ఆఫీసర్లపై చర్యలకు సిఫారస్ చేశారు. పర్యవేక్షణ లో నిర్లక్ష్యం వహించిన వారిపై క్రమ శిక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. గత నాలుగేళ్ళుగా తనిఖీలు నిర్వహించని ఆడిట్ అధికారులపై చర్యలకు సిఫారస్ చేశారు. ఇందులో భాగస్వామ్యులైన సర్పంచ్‌తో పాటు అధికారులపై తీసుకున్న చర్యలతో పాటు నిధుల రీకవ రికి సంబంధించిన సమగ్ర వివరాలతో నివేదికను ఈ నెల 14 లోగా సమర్పించాలని ఆదేశించారు.

## దోమకాటుకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోండి

**జిల్లా సంచార నోడల్ అధికారి డాక్టర్ రఘు**



గ్రామస్తులకు వివరిస్తున్న అధికారి డాక్టర్ రఘు

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్:** వర్షాకాలంలో దోమ కాటుకు గురికాకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని, నిద్రించే సమయంలో దోమ తెరలు వినియోగించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా సంచార నోడల్ అధికారి డాక్టర్ రఘు ప్రజలకు సూచించారు. ఫ్రైడే...డ్రైడే కార్యక్రమం ద్వారా ప్రజలకు కల్పించే అవగాహన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని గోవర్ధనగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కొట్టాల గ్రామం లో నిర్వహిస్తున్న ఫ్రై డే... డ్రైడేను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో పర్యటించి గ్రామస్తులతో మాట్లాడుతూ దోమకాటు ద్వారా ఐదు రకాల జ్వరాలువచ్చేప్రమాదముందని, మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, ఫైలేరియా, జపనీస్ ఎన్సెఫలైటిస్(పిల్లలో వచ్చే మెదడువాపు వ్యాధి) వ్యాధులను నివారించడానికి మూడు పద్ధతులను వినియోగించాలని దోమలు కుట్టకుండా అదుపు చేయడం, దోమలు కుట్టకుండా చూసుకోవడం, దోమకాటుకు గురైతే సరైన మందులు తీసుకోవడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఫ్రైడే...డ్రైడే కార్యక్రమం ద్వారా ప్రజలందరికీ కిటకజనిత వ్యాధులపై వివరంగా తెలయజేయాలని ఆరోగ్య కార్యకర్తలకు, ఆశావర్కర్లకు ఆయన సూచించారు. అలాగే ఇంటి వద్ద కూడా దోమల లార్వాలు కనిపించకుండా ప్రజల భాగస్వామ్యంతో నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ నవీన్‌కుమార్, సామాజిక ఆరోగ్య అధికారి పుష్ప, ఆరోగ్య కార్యకర్త గీత, ఆశావర్కర్లు, ప్రాజెక్షనిష్ట్ ఖలీల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శాకంబరీ దేవి అలంకరణలో అమ్మవార్ల దర్శనం

**– కొనసాగుతున్న ఆషాడమాస పూజలు**

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఆషాడమాసంలో భాగంగా అమ్మవారి ఆలయాల్లో అమ్మవార్లకు పుట్టింటి పట్టుచీరె, సారెను తీసుకుని రావడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా శుక్రవారం పట్టణంలోని శ్రీకాళికాంబ చంద్రశేఖర స్వామి ఆలయంలో శ్రీకాళికాంబ మాతకు ప్రత్యేకంగా అలంకరణ చేయగా, అమ్మవారిశాలలో అమ్మవారు శాకంబరీగా, సంజీవనగర్ కోదండ రామాలయంలో శ్రీభగవత్ సేవా సమాజ్ ఆధ్వర్యంలో శ్రీకాశీవిశాలాక్షీ అమ్మవారు శాకంబరీగా, ఆత్మకూరు బస్టాండ్ వద్ద వెలసిన శ్రీనిమిషాంబ దేవి అమ్మవారు శాకంబరీగా భక్తులకు దర్శనం ఇచ్చారు. శాకంబరీ రూపం ఎంతో మహిమాన్వితం అని ఆ రూపంలో దర్శనం ఎంతో శుభాలు చేకూరుస్తుందని పండితుల వచనం. ఈమాసం ఉత్తరాయణం మరియు దక్షిణాయనంతో కూడిన మాసమే ఆషాడమాసం. పూజలకు ప్రసిద్ధమాసం . తొలి ఏకాదశితో మొదలై మాఘమాసం వరకు పండుగల పరంపర కొనసాగుతూ ఉంటుంది. ఆషాడమాసం చివరి శుక్రవారం సందర్భంగా అమ్మవార్లు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కుంకుమార్చల్లో మహిళలు భారీ ఎత్తున పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.






సూర్య



# టిడిపి నాయకుడు మెహబూబ్ ఖాన్ పై వైసీపీ కార్పొరేటర్ హత్యాయత్నం

## ..దాడిని ఖండించిన టిడిపి నేతలు



**కర్నూలు,మేజర్ న్యూస్ :** కర్నూలు నగరంలోని 10వ వార్డు వైసీపీ కార్పొరేటర్ యూనుస్ తనపై కత్తితో పొడిచి హత్యాయత్నం చేసినట్లు 10వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి మెహబూబ్‌ఖాన్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం దర్వేష్ ఖాద్రి మసీదు వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. గురువారం రాత్రి బైక్‌పై ఇంటికి వెళుతుండగా ఖడక్‌పుర ప్రాంతంలో కత్తి, ఇనుపరాడ్లతో తనపై దాడిచేసినట్లు ఆయన చెప్పారు. ఈ దాడిలో కార్పొరేటర్ యూనుస్‌తో పాటు జావాద్ ఉన్నారన్నారు. వెంటనే స్థానికులు రావడంతో అక్కడి నుండి వారు పారిపోయారన్నారు. లేదంటే తనను చంపేసేవారన్నారు. దీనిపై తన తరుపున 1వ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఏడాది పాలనలో సీఎం చంద్రబాబు నాయుడు చేసిన సంక్షేమం, అభివృద్ధిని తాను వార్డులో తిరుగుతూ ప్రజలకు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు. అంతేకాకుండా వార్డుల్లో వేలాదిగా దొంగ ఓట్లు ఉన్నాయన్నారు. ఎన్నోఏళ్లుగా యూనుస్ వర్గం వార్డులో దొంగ ఓట్లు చేర్చారన్నారు. వీటన్నింటినీ తాను వెలికితీస్తున్నానని.. దీన్ని జీర్ణించుకోలేకనే కార్పొరేటర్ తనపై దాడులు చేస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి వ్యక్తులకు మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి మద్దతు తెలుపుతున్నారన్నారు. ఎవరెన్ని విధాలుగా దాడులు చేసినా తాను మాత్రం తెలుగుదేశం పార్టీ, మంత్రి టి.జి భరత్ వైపే ఉంటానని పేర్కొన్నారు. అనంతరం టిడిపి నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, రాష్ట్ర నాయకులు, రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు మన్సూర్ అలీ ఖాన్, కార్పొరేటర్ పరమేష్ మాట్లాడుతూ టిడిపి నాయకులు మెహబూబ్ ఖాన్‌పై జరిగిన ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. వైసీపీ ఆఫీస్ పై దాడి జరిగితే దీనికి మంత్రి టి.జి భరత్ బాధ్యత తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి చెప్పడం సరైంది కాదన్నారు. గతంలో వాళ్లు అధికారంలో ఉన్నప్పుడు తమపై ఎన్నో దాడులు జరిగాయని.. ఆ సమయంలో తాము ఆ దాడిని వారిపై నెట్టలేదని గుర్తు చేశారు. ప్రశాంతంగా కర్నూలును అభివృద్ధి చేస్తూ ముందుకు వెళుతున్న మంత్రి టి.జి భరత్‌పై బురదజల్లే ప్రయత్నం చేయడం మంచిది కాదన్నారు. వీరి కార్యాలయంపై జరిగిన దాడికి మంత్రి టి.జి భరత్‌కు ఏం సంబంధం అని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా వైసీపీ నేతలు రౌడీ రాజకీయాలు మానుకోవాలన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మెన్‌గా గౌలుకొండ అజ్‌మత్ బీ



**కర్నూలు టౌన్, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలోని 66 వ్యవసాయ మార్కెట్ కమిటీలకు ఛైర్మన్లను ప్రకటించింది. వీటిలో మహిళలకు ప్రభుత్వం పెద్దపీట వేసింది. అందులో భాగంగా కర్నూలు వ్యవసాయ మార్కెట్ కమిటీకి నూతన ఛైర్మన్‌గా గౌలుకొండ అజ్‌మత్ బీని నియమించారు. రాయలసీమలోని అతి పెద్ద వ్యవసాయ మార్కెట్ కమిటీ కర్నూలు. కర్నూలులోని ముస్లిం మైనార్టీ వారికి కర్నూలు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవిని కేటాయించడంతో వారు హర్షం వ్యక్తం చేశారు. గౌలుకొండ అజ్‌మత్ బీ భర్త గౌలుకొండ అబ్దుల్ హమీద్ కర్నూలులో 2వ వార్డు కార్పొరేటర్‌గా ఉన్నారు. తెలుగుదేశం పార్టీలో 15సం॥లుగా గౌలుకొండ అబ్దుల్ హమీద్ ఉన్నారు. కర్నూలులో ముస్లిం మైనార్టీ సంఘం నగర అధ్యక్షునిగా అబ్దుల్ హమీద్ పనిచేస్తున్నారు. రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి టీజీ భరత్ సహాయ, సహకారాలతో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవి వరించిందన్నారు. ప్రతి ఏడాది రంజాన్ పర్వదినం సమయంలో గౌలుకొండ అబ్దుల్ హమీద్ 500మందికి అన్నదానం చేస్తున్నారు. ఈయన పండ్ల వ్యాపారం చేస్తున్నారు. 2వ వార్డులో ప్రజలకు తాగునీరు, రహదారులను ఏర్పాటు చేశారు. కర్నూలులో ముస్లిం మైనార్టీలు అధికంగా ఉండడంతో వారికి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవిని కేటాయించడంతో వారంతా ప్రశంసలు కురిపిస్తున్నారు. త్వరలో గౌలుకొండ అజ్‌మత్ బీ పదవీ స్వీకారం చేయనున్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై కేసులు నమోదు చేయండి

- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా




**కర్నూలు, మేజర్ న్యూస్ బ్యూరో :** అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని క్యాంప్ కార్యాలయంలో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇసుక రీచ్ ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, ఇసుక రవాణాను పటిష్టంగా పర్యవేక్షణ చేయాలని రెవెన్యూ, పోలీస్ అధికారులను ఆదేశించారు. హంద్రీ, తుంగభద్ర ఇసుక రీచ్ ల వద్ద అక్రమ ఇసుక రవాణా కు సంబంధించి పత్రిక లలో ప్రతికూల వార్తలు వస్తున్నాయని, రెవెన్యూ, పోలీస్ అధికారులు తనిఖీ చేస్తున్నా రా, లేదా అని కలెక్టర్ రెవెన్యూ, పోలీస్ అధికారుల ను ఆరా తీశారు. అక్రమ ఇసుక రవాణా పై వస్తున్న వార్తలపై వెంటనే స్పందించి పోలీస్, రెవెన్యూ, మైనింగ్ అధికారులు వెళ్లి తనిఖీ చేసి కేసులు పెట్టి వాహనాలను సీజ్ చేసే విధంగా చర్యలు తీసుకోవా లన్నారు.. అక్రమంగా ఇసుక తరలిస్తున్నప్పటికీ వి ఆర్ఓ లు సమాచారం ఇవ్వకుండా ఉన్నట్లయితే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.. ఇప్పటి వరకు అక్రమ ఇసుక రవాణా కు సంబంధించి తీసుకు న్న చర్యలపై నివేదికలు పంపాలని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు, పత్తికొండ ఆర్డీఓ లను ఆదేశించారు. సమావేశంలో డిఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ, కర్నూలు టౌన్ డి.ఎస్.పి బాబు ప్రసాద్, ఆర్టీవో భరత్, మైనింగ్ అధికారి రవి చంద్, భూగర్భ జలాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈ ఈ కిషోర్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ నాగేశ్వర రావు, పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డ మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.3కోట్ల 50లక్షల నిధులు మంజూరు

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ మండలం పడకండ్ల గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమంలో పాల్గొన్న పురపాలకశాఖ మంత్రినారాయణ, ఎమ్మెల్యే భూమాఅఖిలప్రియ శుక్రవారం సా యంత్రం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారా యణ పడకండ్ల ఎస్సీ కాలనీలో పర్యటించారు. కాలనీ వాసులు డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని మంత్రి దృష్టికి తీసుకురాగా సమస్య పరిష్కారానికి రూ.25 లక్షల నిధులను వెంటనే మంజూరుచేశారు. అంతేకా కుండా ఆళ్లగడ్డ మున్సిపాలిటీ అభివృద్ధికి మూడు కోట్ల రూ.50 లక్షల నిధులను మంత్రి నారాయణ మంజూ రు చేశారు. నిధులు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆళ్లగడ్డ మున్సిపాలిటీ ప్రజల తర ఫున మంత్రి నారాయణకు కృతజ్ఞతలు తెలియజే శా రు. వైసిపి ప్రభుత్వం హయాంలో మంత్రులు వచ్చి ఎప్పుడూ ప్రజలు సమస్యలు తెలుసుకోలేదని కూటమి ప్రభుత్వం ప్రజలకు మంచి చేసే ప్రభుత్వం కాబట్టి మంత్రులు నేరుగా వచ్చి ప్రజా సమస్యలను తెలుసు కొని పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఎన్నికల హామీలన్నీ అమలు చేయడం జరుగుతుందన్నారు.



సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి నారాయణ

# నిజమైన రాయలసీమ బిడ్డ చంద్రబాబే

- రివర్స్ టెండరింగ్ పేరుతో ప్రాజెక్టులన్నీ సర్వ నాశనం చేసిన జగన్ రాయలసీమ ద్రోహిగా మిగిలారు..
- హైకోర్టును ఏర్పాటు చేస్తామని కర్నూలు ప్రజలను వైసీపీ ప్రభుత్వం నిండా మోసం చేసింది
- ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీవీ

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** 1650 క్యూసెక్కుల లెవెల్ పెంచుతూ 3850 క్యూసెక్కులతో హంద్రీ కాలువలను వెడల్పు చేసి నిజమైన రాయలసీమ బిడ్డగా రైతన్నల గుండెల్లో సీఎం చంద్రబాబు నిలిచిపోయారు' అని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ మాజీ సీఎం జగన్ రాయలసీమ బిడ్డనంటూ ప్రాజెక్టులన్ని సర్వనాశనం చేసి రాయలసీమకు పట్టిన క్యాన్సర్ గడ్డగా మిగిలిపోయారని మండిపడ్డారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పేరిట రూ. 782 కోట్లు డబ్బులు దండుకోవడం తప్ప రాష్ట్రానికి జగన్ ఏమైనా చేశారా? అంటూ ప్రశ్నించారు. బనకచర్ల గురించి సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో చర్చిస్తే దానివల్ల ఏం ఉపయోగం లేదని మాజీ సీఎం జగన్ చెప్పడం హాస్యస్పదంగా ఉందన్నారు. గతంలో బాబ్లీ ప్రాజెక్టు కోసం మహారాష్ట్రతో ఇబ్బంది వస్తే ఆనాడు జైలుకు వెళ్లిన వ్యక్తి సీఎం చంద్రబాబు అని గుర్తు చేశారు. కాళేశ్వరం కోసం కొంగ దీక్ష చేసిన జగన్ రాయలసీమకు మోసం చేశారని మండిపడ్డారు. కర్నూలు పశ్చిమ ప్రాంతానికి జీవనాడైనా ఆర్డీఎస్, వేదవతి ప్రాజెక్టులను మంజూరు చేస్తే, వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రివర్స్ టెండరింగ్ పేరిట సర్వం నాశనం చేసి విధ్వంసాన్ని చేశారన్నారు. హైకోర్టు తీసుకొస్తానని కర్నూలు ప్రజలకు మోసం చేసింది ఎవరని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కర్నూలు ప్రాంతానికి హైకోర్టు బెంచ్ తీసుకురావడం జరిగిందని తెలిపారు. మూడు రాజధానులు పేరిట మూడు ముక్కలాట ఆడింది వైసిపి పార్టీ అయితే, అన్ని ప్రాంతాలను అభివృద్ధి దిశగా సీఎం చంద్రబాబు నాయుడు ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రతి ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తుంటే రాక్షసులుగా వైసిపి అడ్డుపడుతుందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రజలు వైసీపీకి 11 సీట్లు ఇచ్చిన కూడా మార్పు రావడం లేదన్నారు. రాయలసీమ ప్రాంతానికి తాగునీరు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నారని తెలిపారు. నిజమైన రాయలసీమ బిడ్డగా చంద్రబాబు నాయుడు ప్రతి ప్రాజెక్టు ముందుకు తీసుకెళుతున్నందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఎమ్మెల్యే బీవీ. ఈ సమావేశంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పత్తికొండలో భారీ వర్షం

- గూడూరులో అత్యల్పం
- 15 మండలాల్లో కనిపించని వరుణుడి జాడ

**కర్నూలు, మేజర్‌న్యూస్‌బ్యూరో :** గురువారం కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతమైన పత్తికొండలో భారీ వర్షం కురిసింది. ఒక్క రోజులో 56 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. గూడూరులో అత్యల్పంగా కేవలం 1.4 మిల్లీమీటర్ల వర్షపాతం రికార్డయింది. జిల్లాలో 15 మండలాల్లో వర్షపాతం నమోదు కాలేదు. తుగ్గలిలో 24.2 మిల్లీమీటర్లు, కల్లూరులో 14.2, కర్నూలు అర్బన్‌లో 14.2, కర్నూలు రూరల్ం ఓర్వకల్లు, దేవనకొండ మండలాల్లో 12.2 మిల్లీమీటర్ల చొప్పున వర్షపాతం నమోదైంది. 11 మండలాల్లో వర్షపాతం నమోదు కాగా, 15 మండలాల్లో వర్షం కురవలేదు. జిల్లా వ్యాప్తంగా సగటు వర్షపాతం బాగానే నమోదైనట్లు కనిపిస్తున్నా పలు మండలాల్లో సగటు వర్షపాతం నమోదు కాకపోవడం గమనార్హం. జూలై నెల తొలి రెండు రోజులు వర్షం కురిసినా, 18వ రోజు వరకు మళ్లీ వర్షం కురవకపోవడంతో రైతాంగం ఆందోళనలో ఉంది. జిల్లాలోని మంత్రాలయం, కోసిగి, కౌతాళం, పెద్దకడబూరు, ఎమ్మిగనూరు, నందవరం, కోడుమూరు, గోనెగండ్ల, ఆదోని, హొళగుంద, హాలహర్వి, ఆలూరు, ఆస్పరి, చిప్పగిరి, మద్దికెర మండలాల్లో సగటు వర్షపాతం కూడా నమోదు కాలేదు. చాలా మండలాల్లో సగటున కురవాల్సిన వర్షం కూడా నమోదు కాలేదు. దీంతో విత్తులు విత్తిన రైతులు ఆందోళనలో పడ్డారు. ఈ ఏడాది మే నెలాఖరులోనే భారీ వర్షాలు నమోదు కాగా, విత్తులు విత్తిన తర్వాత సరైన వర్షాలు లేక రైతులు ఈ ఏడాది కరవు పరిస్థితులు ఎదుర్కోవలసి వస్తుందేమోనన్న ఆందోళనలో ఉన్నారు.